



# విజయభాను




విశాఖపట్నం, గురువారం 13-07-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 240 పేజీలు : 08 వెల : 1 రూపాయి




## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..

### కీలక నిర్ణయాలకు ఆమోదం

అమరావతి, (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ భేటీలో కీలక అంశాలకు అమోదం తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగల్ ఇచ్చింది. సీఆర్‌డీఏ పరిధిలోని ఆర్5 జోన్‌లో 47 వేల ఇళ్ల నిర్మాణాలకు ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం జిల్లా భావనపాడు - మూలపేట పోర్టు నిర్మాణం కోసం రూ.3,880 కోట్లు రుణాన్ని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు అసైన్డ్, లంక భూములకు పట్టాల పంపిణీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.

**కేబినెట్ ఆమోదించిన మరికొన్ని అంశాలు..**

భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ భూమి, లంక భూముల కేటాయింపునకు ఆమోదం.

అన్నమయ్య జిల్లా వేంపల్లి వద్ద జిందాల్ న్యూ ఎనర్జీకి 1500 మెగావాట్ల పంపెడ్ స్టోరేజీ ప్రాజెక్టుకి ఆమోదం. టిడ్కో కాలనీల్లోని 260 ఎకరాలను విక్రయించడంతో తరువాయి 2లో..

## రేపు చంద్రయాన్-3 కౌంట్ డౌన్ ప్రారంభం



సూళ్లూరుపేట : చంద్రయాన్-3 ప్రయోగంతో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట సందడిగా ఉంది.అత్యంత భద్రత ప్రదేశమైనా ఈ రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రస్తుతం కీలకమైన చంద్రయాన్-3 ప్రయోగంతో మరింత పటిష్టమైనది. షార్ అడవుల్లో సిఐఎస్ఎఫ్ దళాలు కూబింగ్ నిర్వహిస్తున్నారు. సూళ్లూరుపేట,శ్రీహరికోట మార్గంలోను, షార్ లోని మొదటి,రెండవ గేట్ల వద్ద, లాంచ్ ప్యాడ్ వరకు అడుగడుగున తనిఖీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు, కోస్ట్ గార్డ్ గస్తీ తీవ్రం చేశారు. మూడు రోజులు ముందు నుంచే షార్ భద్రతా వలయంలో ఉంది. రేపు మధ్యాహ్నం 2.35 నిమిషములకు కౌంట్ డౌన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇది నిరంతరం 24 గంటల పాటు కొనసాగుతుంది.

ఎం ఆర్ ఆర్ సమావేశాలు బుధవారం నిర్వహించారు. ఇదిలా ఉంటే శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగ తుది ఏర్పాట్లు ఒకవైపు జరుగుతుంటే మరోవైపు పిఎస్ఎల్వి సి-57 రాకెట్ ప్రయోగం జరపడానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈనెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని తరువాయి 2లో..

## 'ఫ్రాన్స్ నేషనల్ డే' వేడుకలు..

### ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ



దిల్లీ: రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌కు బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. జులై 13, 14 తేదీల్లో మోదీ అక్కడ పర్యటిస్తారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ అక్కడ పర్యటిం చనున్నారు. ఈసారి ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని హాజరుకానున్నారు. జులై 14న పారిస్‌లో జరిగే ఫ్రాన్స్ నేషనల్ డే పరేడ్‌లో మోదీ పాల్గొంటారు. ఐరోపాలోనే అతిపెద్ద సైనిక కవాతుగా పేరొందిన ఈ పరేడ్‌లో గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. ఇందులో భారత సైనిక బృందాలు కూడా పాల్గొంటాయి. ప్రధాని గౌరవార్థం ఫ్రాన్స్ అధ్యక్షుడు అధికారిక విందుతో పాటు ప్రైవేటు విందును కూడా ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ఇరువురు నేతలు వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చలు జరుపుతారు. ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రధాన మంత్రితోపాటు సెనెట్, నేషనల్ అసెంబ్లీ అధ్యక్షులతోనూ భేటీ అవుతారు. అనంతరం అక్కడి ప్రవాసి భారతీయులు, భారత్, ఫ్రెంచ్ సంస్థల సీఈవోలు, ఇతర ప్రముఖులతోనూ మోదీ ప్రత్యేకంగా సమావేశం అవుతారు.

## నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటా

### ఆంధ్రప్రదేశ్ డేటా మొత్తం నానక్‌రామ్‌గూడలో..

### జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు

తాడేపల్లిగూడెం, (విజయభాను న్యూస్) : సీఎం జగన్ సతీమణిని ఎప్పుడూ వివాదాల్లోకి లాగలేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పవన్ కల్యాణ్ చేపట్టిన రెండో విడత వారాహి యాత్ర తాడేపల్లిగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తరువాయి 2లో..



## తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

### మూడు రోజులు జోరు వానలే..


హైదరాబాద్, (విజయభాను న్యూస్) : ఉత్తరాదిలో వానలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో రోడ్డు, ఇళ్లు జలమయ్యాయి. దీంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. ఇదిలాఉండగా.. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ శాఖ కేంద్రం హెచ్చరించింది.

వివరాల ప్రకారం.. కోస్తాంధ్ర మీదుగా ఒక ఉపరిత ఆవర్తనం, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మరో ఆవర్తనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక, పగటి పూట మబ్బులు ఉండి, రాత్రవేళ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ పేర్కొంది. మరోవైపు.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించారు. ఇక, శుక్రవారం నుంచి శనివారం వరకు ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్‌తో పాటు నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు పడుతాయని చెప్పింది. శనివారం నుంచి ఆదివారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ పేర్కొంది.




## మైనారిటీలకు భారతే సురక్షిత దేశం


### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు



వాషింగ్టన్: లౌకికవాదం భారతీయుల రక్తంలోనే ఉందని.. మైనారిటీలకు అనేక దేశాల కంటే భారతే సురక్షితమైన, భదత్ర కలిగిన దేశమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన వాషింగ్టన్ డీసీలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఏషియన్ ఇండియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత అమెరికన్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భారత్‌లో మైనారిటీల తరువాయి 2లో..

## సంపద సృష్టితో పేదరికం పోగొట్టాలి

### తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి: పూర్ టు రిచ్ అర్థం చేసుకోవడం కష్టమైనా ఆచరణలో ఇది అద్భుత ఫలితాన్ని ఇస్తుందని తెదేపా అధి నేత చంద్రబాబు అన్నారు. తెదేపా మినీ మేనిఫెస్టోలోని పూర్ టు రిచ్ విధానం వినూత్నమైందని చెప్పారు. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యమే పీ-4 విధానమన్నారు. మీడియాతో చంద్రబాబు చిట్‌చాట్ నిర్వహించారు.

రాష్ట్రంలో పేదరికం ఉందన్నది ఎంత వాస్తవమో సంపద సృష్టి కూడా అంతే అవసరమన్నారు. పేదలకు ఇప్పుడు రోజుకు రూ.150 మాత్రమే వస్తోందని.. సంపద సృష్టి ద్వారా అది మార్చాలన్నదే తరువాయి 2లో..

## యూపిఎస్సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలు, హాజరుకానున్న 892 మంది విద్యార్థులు.**
**- జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాస మూర్తి.**

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : యూపిఎస్సి నిర్వహించనున్న కంబైన్డ్ మెడికల్ పరీక్షకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని తరువాయి 2లో..

# రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## – జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నగరంలోని రోడ్లు జంక్షన్ ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ పరిధిలో డిఆర్ఎం కార్యాలయం నుండి దొండపర్తి, అక్కయ్యపాలెం నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే కార్యాలయం నుండి అక్కయ్యపాలెం మీదుగా నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రధాన రహదారుల్లోను, జగ్గారావు బ్రిడ్జి, వద్ద పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

వెంటనే పారిశుద్ధ కార్మికులచే పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి రహదారులు శుభ్రపరచాలని, దుకాణాలు ముందున్న చెత్తను దుకాణదారులే తొలగించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి దుకాణం ముందు చెత్తబుట్టలు ఉండేలా చూడాలని ఆదేశించారు. కొద్దిపాటి వర్షానికి కాలువలోని వ్యర్థాలు రోడ్డుపైకి వస్తున్నాయని, అందుకు ముందస్తుగా కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం గవర్నర్ బంగ్లా నుండి నౌరోజీ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డు ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను ఆదేశిస్తూ వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్లు ఆర్.వి.జి.కృష్ణ, శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, ఏసీపీలు రఘునాథ, వినయ ప్రసాద్ కార్యనిర్వాహక ఇంజనీరు రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో 45 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని శ్రీహరి నగర్, కైలాస నగర్, గాంధీనగర్ ప్రధాన రహదారి, వేణుగోపాల స్వామి గుడి ప్రాంతాలలో సుమారు రూ.45 లక్షల వ్యయం సి.సి. రోడ్లు, కాలువలు, బి.టి. రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 11వ వార్డులో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 30 లక్షల వ్యయంతో గాంధీనగర్ ప్రధాన రోడ్డు అలాగే వేణుగోపాల్ స్వామి గుడి వరకు సిసి కాలువల నిర్మాణానికి శ్రీహరిపురం కైలాస్ నగర్ తదితర ప్రాంతాలలో సిసి కాలువలు రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఇటు అభివృద్ధి అటు సంక్షేమం రెండు కళ్ళు వలే పరిపాలన సాగించడం జరుగుతుందని, నాటి పాదయాత్రలో ప్రజలు బాధలను ఆలకించి ఆ దశగా సంక్షేమం, అభివృద్ధి నూరు శాతం అమలు చేయడమే కాకుండా ఇంకా ఎవరైనా అర్హత ఉండి పథకాలకు అవసరమయ్యే 11 రకాల సర్టిఫికెట్లను పొందేందుకు ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సహాయం ఇంజనీర్, ఇతర జివిఎంసి సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ మోక్షానికి 5 లక్షల గ్రాంట్




మధురవాడ (విజయభాను న్యూస్) : చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఆట స్థలం మరమ్మతుల కోసం 5 లక్షల గ్రాంట్ విడుదల చేసారని పాఠశాల ప్రిసిపల్ రాజాబాబు తెలిపారు. మహా విశాఖ 6 వ వార్డు పరిధి లో గల చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో చిన్న పాటి వర్షానికే ప్రాంగణం చెరువును తలపిస్తున్న సంగతి అందరకి తెలిసిందే, దశాబ్దాల కాలంగా చర్యలు చేపడుతున్న ఫలితం దక్కడంలేదు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రెవేశపెట్టిన నాడు నేడు పథకం ద్వారా పూర్తి స్థాయి మరమ్మతులకు అధికారులు శ్రీకారం చుట్టారు, అందుకోసం సుమారు 5 లక్షల గ్రాంట్ ను విడుదల చేస్తున్నట్లు బుధవారం పాఠశాలలో పర్యటించిన అధికారుల బృందం తెలిపినట్లు ప్రిసిపల్ రాజబాబు తెలిపారు, కార్యక్రమంలో ఈఈ ఉప్పలపాటి సత్యనారాయణ, ఏఈ పల్లా నాగ సత్యనారాయణ, చైర్పెర్సన్ బుడుమూరి మీనా, సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## యూపిఎస్సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. బుధవారం పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంబైన్డ్ మెడికల్ పరీక్ష ఈ నెల 16వ తేదీ ఉదయం 9.30 నుండి 11.30గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. జిల్లా నుండి 892 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అంతటా 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకొనేలా సరిపోయే ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, జివియంసి, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోట్లాది ప్రజల దేవుడు అంబేద్కర్



మధురవాడ (విజయభాను న్యూస్) : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోట్లాది ప్రజల ఆరాధ్య దేవుడని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ కొనియాడారు. మహా విశాఖ 6 వ వార్డు పరిధి సాయిరాంకోలోనిలో బుధవారం జై భీం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆదివారం కొంత మంది దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అదే ప్రాంతంలో ఎమ్మెల్యే అవంతి ఆర్థిక సహాయంతో నూతనంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క ప్రాంతానికో,కులానికో,మతానికో లేక ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని బడుగు బలహీన వర్గాల సామాన్యుల కొరకు రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్, జై భీం అసోసియేషన్ అధ్యక్షులు కుడితి రామారావు, బొట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, సీయ్యద్రి కనకరాజు, పోతిన సురేష్, పోతిన ఎల్లాజీ, పోతిన ప్రసాద్, అల్లాడి లింగేశ్వరరావు, పిళ్ళా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవరపు సేవలు చిరస్మరణీయం

### – నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** బుద్ధవరపు నారాయణ మూర్తి పంతులు విశాఖపట్నం నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో బుద్ధవరపు నారాయణ మూర్తి పంతులు 5వ తరం వారసులు మేయర్ ఛాంబర్ లో మేయర్ ను పుష్ప గుచ్ఛం అందించి సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 1901 లో విశాఖపట్నం మున్సిపాలిటీకి బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు చైర్మన్ గా పని చేశారని, ఆయన కాలంలో విశాఖ నగరం అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా ఆనాడు ఉన్న పరిస్థితులలో రోడ్లు కాలువలు, వీధి దీపాలు ఏర్పాటుతో పాటు ప్రజలకు కావలసిన తాగునీరు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు ఐదోతరం వారసులు మాట్లాడుతూ పంతులుగారు జ్ఞాపకార్థం ఆయన ఫోటో జీవీఎంసీ కౌన్సిల్ హాల్లో పెట్టినందుకు మేయర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, తద్వారా ఆయన కీర్తి తరతరాలు గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు.

# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..

పాటు హడ్కో నుంచి రూ.750 కోట్లు రుణంగా తీసుకునే ప్రతిపాదనకు అనుమతి.

గండికోట రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.454 కోట్ల పరిహారం ప్యాకేజీ మంజూరుకు ఆమోదం తెలిపింది.

జూలై నెలలో చేపట్టే సంక్షేమ పథకాల అమలుకు ఆమోదం.

ఈ నెల 18 జగనన్న తోడు, 21న నేతన్న నేస్తం పథకాల అమలుకు ఆమోదం.

సున్నా వడ్డీ కింద రూ.1,350 కోట్లు, జగనన్న విదేశీ విద్య, తదితర పథకాల అమలుకు లబ్ధిదారులకు ఆర్థిక సాయం.

భూమిలేని నిరుపేదలకు అసైన్డ్ భూమిపై ఆంక్షలు తొలగిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది.

54వేల ఎకరాల అసైన్డ్ భూములు, 9,062 ఎకరాల లంక భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తూ కేబినెట్ ఆమోదం.

20 ఏళ్లుగా హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం.

1700 రెవెన్యూ గ్రామాల్లో 1050 ఎకరాల భూమిని స్మశానవాటికలకు కేటాయింపు.

ల్యాండ్ పర్చేస్ స్కీమ్ కింద ఉన్న భూమికి రిజిస్ట్రేషన్ ఛార్జీలను మినహాయిస్తూ నిర్ణయం.

22ఏ లో ఉన్న ఇనాం భూముల విషయంలోనూ హక్కులు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం.

విశ్వవిద్యాలయాల్లో బోధనా సిబ్బందికి ఉద్యోగ విరమణ వయసు 63 నుంచి 65 ఏళ్లకు పెంపు.

ఏపీలోని 5 కొత్త మెడికల్ కళాశాలల్లో 706 పోస్టులు, బోధన కోసం 480 పోస్టుల భర్తీకి ఆమోదం.

పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేక ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు.. పోస్టుల భర్తీకి నిర్ణయం.

ప్రభుత్వ పరిధిలోని దేవాలయాల్లో అర్చకులకు ఉద్యోగ విరమణ లేకుండా చట్ట సవరణకు ఆమోదం.

కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టర్ పోస్టుల భర్తీకి నిర్ణయం.

విశాఖలో భూముల కుంభకోణంపై సీట్ నివేదికకు ఆమోదం. మరోమారు ఈ వ్యవహారంపై విచారణకు అనుమతి.

# నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటా

ఆయన మాట్లాడారు.

“ ప్రమాణస్వీకారం రోజు జగన్ నన్ను ఆహ్వానించారు. ప్రత్యర్థులుగా ఉన్నందున రాలేనని ఆరోజు చెప్పా. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటానని చెప్పా. జగన్‌ను వ్యక్తిగతంగా నేను ఎప్పుడూ విమర్శించలేదు. మేం ఎప్పుడూ సీఎం జగన్ సతీమణిని వివాదాల్లోకి లాగలేదు. కానీ, జగన్ నీకు సంస్కారం లేదు. సీఎంగా ఉండే అర్హత లేదు. వాలంటీరు అంటే జీతం ఆశించకుండా పనిచేసే వ్యక్తి. వాలంటీర్ల కేంద్రం హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో ఉంది. ఆంధ్రప్రదేశ్ డేటా మొత్తం నానక్‌రామ్‌గూడలోనే ఉంది. నానక్‌రామ్‌గూడలోని ఓ ఏజెన్సీకి ఏపీ ప్రజల సమాచారం ఎందుకు ఇచ్చారో జగన్ సమాధానం చెప్పాలి. అందులో పనిచేస్తున్న 700 మందికి ఎవరు జీతాలు ఇస్తున్నారు? వాలంటీర్లపై నాకు వ్యక్తిగతంగా ద్వేషం లేదు. వ్యవస్థ పనితీరు గురించే మాట్లాడుతున్నా. ఎర్రచందనం రవాణాలో, మద్యం అక్రమ రవాణాలో, దోపిడీ ఘటనల్లో కొందరు వాలంటీర్లు పట్టుబడ్డారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఆడపిల్లలు లొంగకపోతే పథకాలు తొలగిస్తామని భయపెడుతున్నారు.

**వాలంటీరు వ్యవస్థకు అధిపతి ఎవరు?**

రెడ్ క్రాస్‌కు దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్ హెడ్‌గా ఉంటారు. జగన్.. నీ వాలంటీరు వ్యవస్థకు ఎవరు అధిపతి? వాలంటీర్లు అనేక చోట్ల ప్రజలను వేధిస్తున్నారు. తిరుపతిలో ఎర్రచందనం రవాణాలో వాలంటీర్లు పట్టుబడ్డారు. నేరం చేసిన వాలంటీర్లకు భయం లేదు. మా జగనన్న నేరం చేసి జైల్లోకి వెళ్లి వచ్చేశాడు. మేం కూడా జైలుకెళ్లొచ్చి నాయకులవుతామనే ధీమాతో ఉన్నారు. జనవాణి ప్రారంభించేందుకు వాలంటీర్లే కారణం. వాలంటీరు వేతనం రోజుకు రూ.164.38 అంటే ఉపాధి హామీ కూలీ వేతనం కంటే తక్కువే. వాలంటీరు జీతం భూమ్ భూమ్‌కి తక్కువ.. ఆంధ్రా గోల్డ్‌కి ఎక్కువ. మద్యపాన నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. ఇప్పటి వరకు రూ.1.35లక్షల కోట్ల మద్యం అమ్మారు. ఆడబిడ్డల తాళిబొట్లు తెగిపోతే జగన్ ముఖంలో నవ్వు వస్తుంది. ఆడబిడ్డల మానప్రాణాల సంరక్షణే జనసేన విధానం.మహిళలు కోరుకున్న చోట మద్య నిషేధం అమలు చేస్తాం. మద్యం వల్ల మహిళలకు ఇబ్బంది ఉండదని హామీ ఇస్తున్నా” అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

జగన్ తీసుకునే లంచాలకు పర్యవేక్షకులు ఎవరు?

“ సరిగ్గా చదువుకోలేదు కాబట్టే వాలంటీరు అంటే ఏంటో జగన్‌కు తెలీదు. స్కూల్లో పేపర్లు ఎత్తుకొచ్చావు.. నీకేం తెలుస్తుంది వాలంటీరు అంటే . పోలవరం కట్టలేరు.. కనీసం ఎర్రకాలువ గండ్లు కూడా పూడ్చలేరా? రాష్ట్రానికి పరిశ్రమలు రానివ్వరు.. ఉపాధి కల్పించరు. ఉపాధి లేకుంటే యువత ఎక్కడికి వెళ్తారు?. మీలా దోచుకున్న డబ్బు లేదు.. మేం ఇక్కడే బతకాలి. అంగన్వాడీలకు జీతం పెంచుతామని మీరే హామీ ఇచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువే ఇస్తామని మీరే చెప్పారు. అందోళనకు దిగిన అంగన్వాడీలపై దాడి చేయడం దారుణం. జగన్ తీసుకునే లంచాలకు పర్యవేక్షకులు ఎవరు?

ముష్కరులు, నేరగాళ్లతో పోరాడుతున్నా..

దేశంలోని ప్రముఖ నటుల్లో నేను కూడా ఒకడిని.. రాజకీయాల్లోకి వచ్చే అవసరం నాకు ఉందా? పూర్తిగా సినిమాల్లో ఉంటే ఏటా రూ.వెయ్యి కోట్లుపైనే వస్తాయి. ప్రజలకు ఉపాధి, భద్రత కోసమే రాజకీయాల్లోకి వచ్చా. నా భార్యను ఎవరితోనో తిట్టించుకోవాల్సిన అవసరం నాకు లేదు. విప్లవకారుడు రాజకీయ నాయకుడైతే ఎలా ఉంటుందో చూపిస్తా. నోటిని అదుపులో పెట్టుకోవాలని జగన్‌కు ఆయన సతీమణి భారతి చెప్పాలి. తల్లి, చెల్లిపై గౌరవం లేని వ్యక్తి జగన్. ముష్కరులు, నేరగాళ్లతో పోరాడుతున్నా. సొంత బాబాయిపైనే గొడ్డలి వేటు వేసిన వ్యక్తులు వీరు.వచ్చే ఎన్నికల తర్వాత మన ప్రభుత్వమే వస్తుంది. ధర్మం ఎటువైపు ఉంటే గెలుపు అటువైపే ఉంటుంది. స్థిరమైన ప్రభుత్వం ఇవ్వాలనేదే నా ఉద్దేశం” అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రేపు చంద్రయాన్-3 కౌంట్ డౌన్ ప్రారంభం

సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. అనంతరం తొమ్మిది రోజుల వ్యవధిలోనే ఈనెల 23న ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్వీ సి-57 రాకెట్ ను ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించడానికి సమాయత్తం అవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్, మలేషియా వంటి దేశాల కమర్షియల్ శాటిలైట్లను అంతరిక్షంలోకి చేర్చబోతున్నారు. ఒకేసారి షార్ లో ఐదు రాకెట్లను అనుసంధానం చేసుకునే సౌకర్యాలు ఉన్నాయి. మరో రెండు రాకెట్లు మొదటి, రెండవ ప్రయోగ వేదికలపైకి చేర్చి తుది పరీక్షలు జరుపుకోవడానికి కూడా అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో షార్ లో కేవలం చంద్రయాన్-3 తో సరిపెట్టుకోకుండా పదేపదే లాంచింగ్ లు జరపడానికి శాస్త్రవేత్తలు రేయింబవళ్ళు శ్రమిస్తున్నారు.

## మైనారిటీలకు భారతే సురక్షిత దేశం

భద్రతపై దుష్ప్రచారం జరుగుతోంది. అందులో పాశ్చాత్య మీడియా కూడా భాగమవుతోంది. భారతదేశంలో ఏం జరుగుతోంది, ఇతర దేశాల్లో ఏం జరుగుతోంది అని అందరూ చూస్తున్నారు. మైనారిటీలు అమెరికాలో కంటే భారత్‌లోనే భద్రంగా ఉన్నారు. పాకిస్థాన్ వెళ్లాలనుకున్న వారు ఎప్పుడో వెళ్లిపోయారు. ఉండాలనుకున్న వాళ్లు ఉన్నారు. భారత్ అంతర్గత వ్యవహారాల్లో పాకిస్థాన్ కలగజేసుకోవడం మానుకోవాలి. కశ్మీర్ భారతదేశ అంతర్భాగం” అని స్పష్టంచేశారు. అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్(ఏఏపీఐ) 41వ వార్షికోత్సవం సందర్భంగా వెంకయ్యనాయుడు తన ముఖ్య ప్రసంగంలో.. జీవనశైలి మార్పులతో ఆరోగ్యంగా జీవించడంపై పలు సూచనలు చేశారు. సిక్కుల అభ్యున్నతి కోసం వెంకయ్యనాయుడు చేస్తున్న కృషికి గాను అమెరికా సిక్కులు ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

## రాజాం రచయితల వేదిక 102వ సమావేశం

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం రచయితల వేదిక 102వ సమావేశం ఈ నెల 23 ఆదివారం ఉదయం 9.30 గంటలకు విజయనగరం జిల్లా రాజాంలో గల విద్యానికేతన్ పాఠశాలలో పొట్నూరు కోటిబాబు అధ్యక్షతన జరుగుతుంది. ఆ సభలో 'కరుణశ్రీ కవితా వైభవం' అనే అంశంపై కిలపర్తి దాలినాయుడు-సాలూరు ముఖ్యప్రసంగం చేస్తారు.

## పనులను పరిశీలించిన కార్పొరేటర్ రౌతు



పరవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం పరిధి వుడా లేఔట్ లో గల ఓపెన్ స్పేస్ లలో వాకింగ్ ట్రాక్ మరియు ఫెన్సింగ్ నిర్మాణము నాకు సుమారు 80 లక్షల రూపాయలతో జరుగుచున్న పనులు లను 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరిశీలించారు. దీనివలన స్థానిక ప్రజలకు వాకింగ్ చేయుటకు అణువుగా ఉంటుందని అందరూ వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 79 వ వార్డు ప్రజలు కార్పొరేటర్ గారిని అభినందించారు. అలాగే దేశపాత్రుని పాలెం బ్రాహ్మణ కాలనీలో కూడా 20 లక్షల రూపాయలతో ఓపెన్ స్పేస్ నీ అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రౌతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు..



**రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలలో ఆటోనగర్ కు మరియు శ్రీనివాస ఇన్స్టిట్యూట్ అఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ లో బిబిఏ సెకండ్ ఇయర్ కు చెందిన ఏ.మణికంఠ రెడ్డి ప్రతిభ చూపారు. గత నెల 23 నుండి వారం రోజులు పాటు యూత్, జూనియర్, సబ్ జూని యర్ విభాగాలలో షూటింగ్ పోటీలు జరిగాయి. 9 అంశాలలో పోటీ పడి, 6 గోల్డ్, 1 రాజితం సాధించారు. విజేత వివరాలు ఈ నెల 7 తారీఖున రాప్ సంస్థ ప్రకిటించింది. ఈ పతకాలు రాప్ ప్రెసిడెంట్ తొట్టింపూడి సలలిత, రాప్ మెంబెర్స్ చేతులమీదుగా బహుమతులు అందించారు. విశాఖ వచ్చిన ఏ. మణికంఠ రెడ్డి ని కాలేజీ ప్రిన్సి పాల్, డైరెక్టర్ సుంకరి రవీంద్ర, ఎగ్జిక్యూటివ్ డిరైక్టర్ సూర్య తేజ ముత్యం మరియు అధ్యాపకులు అందరూ మణికంఠ రెడ్డి ని అభినందించారు.**

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలి



ములగాడ (విజయభాను న్యూస్) : ప్రతి మహిళ తన జీవితంపై తగిన అధికారాన్ని, నియంత్రణను కలిగి ఉండాలని, తన నిర్ణ యాలను తానే తీసుకోవాలనీ, అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నూతనంగా డిగ్రీలో ప్రవేశించిన విద్యార్థినులకు మహిళా సాధికారత పై ప్రత్యేక తరగతులను ఆమె ప్రారంభిస్తూ- మహిళలంతా విద్యా వంతులు కావాలని, ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళా నాయకత్వ శిక్షణా శిబిరాలు విరివిగా నిర్వహిం చాలని, మహిళా ఉద్యమాలు బలోపేతం కావాలని ఆమె అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న అధ్యాపకురాలు వై. ప్రేమలత మాట్లాడుతూ- మహిళా సాధి కారతకు ప్రతి ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతను ఇస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంతా సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగినప్పుడే సమాజంలో వారు తగిన గుర్తింపు పొందగలుగుతారని అన్నారు. సమావేశానికి సెయింట్ ఆన్స్ కళాశాల ప్రతినిధి సిస్టర్ జానీస్ అధ్యక్షత వహించగా, సమావేశంలో కళాశాల సీనియర్ అధ్యాపకురాలు ఎ.ఆదిలక్ష్మి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సమావేశాన్ని అధ్యాపకులు వి. అంజలీదేవి , డి. జయశ్రీ , ఎ .సంధ్యారాణి నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని సమాజంలో మహిళల పాత్ర పై తమ అభిప్రాయాలను పంచు కున్నారు.



## ఘనంగా కంబాల సందీప్ జన్మ దినోత్సవం




**సందీప్ కు కేక్ తినిపిస్తున్న ఎమ్ఎల్ఏ కంబాల జోగులు**

రాజాం (విజయభాను న్యూస్) : అల్లూరిసీతరామరాజు,పార్వతీపురం మన్యం ,శ్రీకాకుళం జిల్లాల జోనల్ ఎస్సీ సెల్ ఇంఛార్జి కంబాల.సందీప్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అభిమానులు సందడిచేశారు. ఎమ్ఎల్ఏ కంబాల జోగులు కేక్ కట్ చేసి సందీప్ కి తినిపించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో రాజాం పీఏఎసీఎస్ అధ్యక్షులు వాకముల్ల.చిన్నం నాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, విజయనగరం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యలకల. వాసునాయుడు, టౌన్ నాయకులు చిన్న గురు, శంకర్ రావు, సత్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్‌లో బిఎంటి సేవలు...



కాకినాడ (విజయభాను న్యూస్) : అచ్చం పేట సమీపంలో వైద్య సేవలు అంది సున్న మెడి కవర్ హాస్పిటల్ లో ఉభయగోదావరి జిల్లాలోని మొట్టమొదటి సారిగా బోన్ మ్యారో ట్రాన్స్ ప్లా%శీ%టేషన్ (బి ఏమ్ టి) చికిత్స విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అని హాస్పిటల్ హెడ్ శిద్దారెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పూర్తి సేవలు అందించడం పట్ల రోగి బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. బ్లడ్ క్యాన్సర్, రక్తం లోని లోపాలను బి ఏమ్ టి చికిత్స ద్వారా నయం చేయడం జరుగుతున్నది అన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాలలో ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతా లకు వెళ్ళవలసిన అవసరం లేదు అని, మెడి కవర్ హాస్పిటల్స్ ప్రత్యేక సేవలను సద్విని యోగం చేసుకోవాలని హాస్పిటల్ హెడ్ సిద్ధారెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు డా రవి సంతోష్, మహేశ్వర్ రెడ్డి,మురలీధర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే నాగిరెడ్డి



ములగాడ (విజయభాను న్యూస్) : పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60 వ వార్డ్ పవనపుత్ర కాలనీ ప్రాంతానికి చెందిన చెల్లు బోయిన బంగారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.

ఈ విషయం తెలుసుకున్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ దేవన్ బుధవారం మృతురాలు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేసారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి భర్త చెల్లిబోయిన ముత్యాలు, కుమారులు శేషు, కుమార్తె న్యాయవాది భవాని, వైకాపా నాయ కులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు నిద్రలో ఉన్నారు సైలెంట్ గా ఉండండి

**అంగన్వాడీ కేంద్రాన్ని చూసి ఆనందం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ : గొలుగొండ మండలం లో కొత్త యల్ల వరం లో జిల్లా కలెక్టర్ అంగనవాడి కేంద్రం చాలా పరిశుభ్రంగా ఉండడం, చిన్నారు లందరూ నిద్రిస్తూ ఉండడాన్ని చూసి అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తన సంతృప్తిని వ్యక్తపరిచారు. ఇలాగే అన్ని కేంద్రాలు పరిశు భ్రతను అలవాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. గొలుగొండ మండలంలోని కొత్త ఎల్లవరం గ్రామంలో నూతనంగా నిర్మిత మవుతున్న ఆర్ బి కే తదితర భవనాలను పరిశీలించి పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రానికి వెళ్లారు. అప్పటికే చిన్నారులు నిద్రిస్తూ ఉండటం గమనించి అంతా సైలెంట్ గా ఉండండి,... అంటూ.... కలెక్టర్ మాత్రమే వెళ్లి అక్కడ ఉన్న వాతావరణం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆర్డీవో హెచ్ వి జయరామ్, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, తాసిల్దారు గారా ఆనందరావు, అంగనవాడి సిబ్బంది ఉన్నారు.

## డెంగ్యూ మాసోత్సవాల ప్రారంభం

**జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, డాక్టర్లు, సిహెచ్ఓ బీజేవీ ప్రసాద్**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ : నర్సీపట్నం నియోజకవర్గంలో ముందుగా డెంగ్యూ నివారణ ర్యాలీ నిర్వహిం చారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత చాలా ముఖ్యమని జెడ్పిటిసి సభ్యులు సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చీడి గుమ్మల గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిజెవి ప్రసాద్ అధ్యక్షతన డెంగ్యూ నివారణ మాసోత్సవ ర్యాలీ ప్రారంభం జరిగింది. గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. నినాదాలు చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్లు ధనుంజయ, మధుసూదన్, హెల్త్ అసిస్టెంట్లు కే ఈశ్వరరావు, బి జయ కృష్ణ, ఆర్ కృష్ణ, ఎం ఎల్ హెచ్ పి లు ఎల్ సుధా, ఈశ్వరి, శ్యామలరావు, ప్రియాంక, ఏఎన్ఎంలు రమణమ్మ, మంగ రత్నం, అంగన్వాడీ కార్యకర్త రొంగల సత్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి పదవి ప్రమాణ స్వీకారం !



అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు ఆంధ్ర ప్రదేశ్ ధార్మిక పరిషత్ వారి ఉత్తర్వులు అనుసరించి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిధిలో టౌన్ కొత్త రోడ్ లో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలిని లివిశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వ ర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.రాజ గోపాల్ రెడ్డి ధర్మ కర్తల మండలి సభ్యులచే పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మ కర్తల మండలి సభ్యులుగా మారోజు శ్రీనివాస్ ,కొండా జ్యోతి, వాకాడ రాధ,కంచర్ల రవి, కంటుముచ్చు సాగర్, కంచుబోయిన ఉదయ బస్వంతి,ధనాల రామ్ బాబు,సూరిని రాము, శీల శివ ప్రసాద్,ఎక్స్- అఫిషియో సభ్యునిగా ఆలయ ప్రధాన అర్చకులు పి. జగన్నాథ ఆచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మ కర్తల మండలి చైర్మన్ గా మారోజు శ్రీనివాస్‌లి పై సభ్యు లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సభ్యులందరినీ అభినందిస్తూ సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ దేవాలయ అభి వృద్ధికి తోడ్పడుతూ ఆలయ పరిరక్షణకై శ్రమిస్తూ భక్తుల మన్నలను పొందెలాగ ప్రభు త్వమునకు, దేవాలయానికి మంచి పేరు ప్రతి ష్ఠలు తీస్కొనిరావాలని ఆకా ంక్షిస్తూ సుభాభి నందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 36వార్డు ప్రెసిడెంట్ మాసి పోగు రాజు,శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, 35వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు, మరియు వార్డ్ ప్రెసి డెంట్స్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ధర్మకర్తల మండలి వారి బంధువులు, మిత్రులు సమక్షమున ప్రమాణ స్వీకారం దిగ్విజయంగా జరిగింది. పాల్గొన్న అందరికీ ప్రసాదం అందచేయగా దేవస్థానం ఏర్పాట్లు పై అందరూ హర్షం వ్యక్తంచేశారు.

## అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సంఘీభావం



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : పేదల పక్షాన ఆలోచన చేసి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేవిధంగా పాలన సాగించే ప్రభుత్వాలను చూసాము కానీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను వంచించే ప్రభుత్వంగా నేడు రాష్ట్రంలో చూస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి గంటా నూకరాజు సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా వివిధ వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. ఇచ్చిన హామీల్లో మోసపోయిన వారిలో అంగ న్వాడీలు కూడా ఉన్నారని వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటుతున్నా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన సిఎమ్ నేడు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది మహిళా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు రోడ్డు ఎక్కి 36 గంటలపాటు నిర్విరామంగా వారి హక్కుల కోసం పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని అన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణ కంటే కనీసం వెయ్యి రూపాయలు అయినా జీతం ఎక్కువ వచ్చేవిధంగా చేస్తానని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారని కానీ నేడు తెలంగాణ కంటే రెండువేలు తక్కువ ఇస్తున్న సంగతి మీకు తెలుసా.అని అన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వారికి కనీసవేతనం 26వేలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విజయభాను సంపాదకీయం

## ఫ్రాన్స్ పరిణామాలు

'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' అన్న నినాదాన్ని ప్రపంచానికందించిన ఫ్రెంచి విప్లవం నాటి స్ఫూర్తి అదే గడ్డపై మంటగలవడం క్షంతవ్యం కాదు. పదిహేడేళ్ల ముస్లిం యువకుడు నహేల్ ట్రాఫిక్ పాయింట్‌లో కారు ఆపలేదని ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగర శివార్లలో కాల్చిచంపడంతో మొదలైన ఆగ్రహ జ్వాల నేటికీ రగులుతూనే ఉంది. పోలీసులు పెద్దఎత్తున రంగంలోకి దిగి, వేలమందిని అరెస్టు చేస్తున్నా, లాఠీఛార్జి, టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నా... అల్లర్లు ఆగడం లేదంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. రోజురోజుకూ తీవ్రమవుతున్న ఆర్థిక – సామాజిక అసమానతలు, శ్వేత జాతియేతరుల పట్ల తీవ్రమైన వివక్ష దీనికి ప్రధాన కారణం కాగా, ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థికంగా దిగజారడంతో కనీస ఆదాయాలు పడిపోవడం, పెన్షన్ సంస్కరణలు...ఇలా జనంలో ప్రభుత్వంపై గూడుకట్టుకున్న అసంతృప్తి మరో కారణం.

తల్లితోపాటు పారిస్‌లో నివసిస్తున్న అల్జీరియా–మొరాకో సంతతికి చెందిన నహేల్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో కారు ఆపకుండా వెళ్లిపోవడానికి ప్రయత్నించగా, ఏ నేర చరిత్రా లేని ఆ కుర్రాడిని శ్వేత జాతి దురహంకారం తలకెక్కించుకున్న ఓ పోలీసు అధికారి ఎటువంటి విచక్షణా లేకుండా కాల్చేశాడు. అదే శ్వేత జాతి యువకుడైతే కచ్చితంగా ఆ పనిచేసేవాడు కాదని ఫ్రెంచి ప్రజలు నమ్ముతున్నారు. ఈ వీడియో వైరల్ కావడంతో ప్రజానీకంలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఫ్రాన్స్‌లో పట్టణాలు, నగరాల చుట్టూ శివార్లలో అల్పాదాయ వర్గాలు నివసించే 'బాన్ల్యూ'లు ఉంటాయి. ఇక్కడ నివసించే వారిలో అత్యధికులు అల్జీరియా, మెరాకో, ట్యునీషియాలో వందల ఏళ్లపాటు ఫ్రెంచి పాలకుల దోపిడీకి గురైన వారు. కనీస ప్రాథమిక సౌకర్యాలకు సైతం నోచని వీరు అక్కడ శ్రమశక్తిలో కీలకం. 2021 నాటికి ఫ్రాన్స్ జనాభాలో 10.7 శాతంగా అంటే 70 లక్షలమంది వలస దారులున్నారు. రాజ్యాంగం పౌరసత్వాన్ని గొప్పగా నిర్వచించినా... పోలీసు వ్యవస్థ వివక్ష చూపడం సర్వసాధారణం. న్యాయవ్యవస్థ కూడా నల్లజాతీయుల ప్రాణాలకు, హక్కులకు విలువనివ్వకపోవడం కనిపిస్తోంది. పేరు, నివసిస్తున్న ప్రాంతం తెలిస్తే వారికి ఉపాధి లభించదు. మితవాద పార్టీలు వారిని శత్రువులుగా చూపి రాజకీయంగా ఎదుగుతున్నాయి. ఈ వైఖరి శ్వేతజాతియేతరుల్లో అభద్రతను పెంచింది. పశ్చిమ దేశాల్లో అమెరికా తరువాత ఫ్రాన్స్‌లోనే పోలీసుల చేతిలో ఎక్కువమంది మరణిస్తున్నారు. 2020లో అమెరికాలో నల్లజాతి యువకుడు జార్జి ఫ్లాయిడ్‌ను ఊపిరాడకుండా చేసి చంపిన శ్వేతజాతి దురహంకార పోలీసు అధికారి దాష్టీకంపై పెల్లుబికిన ఆగ్రహం తరహాలోనే తాజాగా నహేల్ ఆందోళనలు కొనసాగాయి. 2005లో పోలీసులు వెంబడిస్తుండటంతో ఇద్దరు ముస్లిం బాలురు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో దాక్కుని మరణించడంతో ప్రారంభమైన అల్లర్లు చివరికి అత్యయిక పరిస్థితికి దారితీశాయి. ఫ్రాన్స్‌లో పోలీసులు ఆదేశించినప్పుడు వాహనం ఆపకున్నా, బెదిరించినా నిర్దాక్షిణ్యంగా కాల్చివేసేందుకు అనుమతిస్తూ 2017లో చేసిన సవరణ పోలీసులకు అపరిమిత అధికారాల్ని కట్టబెట్టింది. 2020 నుంచి ఏటా సగటున 44 మంది పోలీసుల చేతుల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో అత్యధికులు శ్వేత జాతియేతరులే. ట్రాఫిక్ జంక్షన్ల వద్ద కాల్పుల్లో గత ఏడాది 13 మంది మరణించగా, ఈ ఏడాది ఇది మూడో హత్య.

ఫ్రాన్స్ సమాజంలో సంపద పంపిణీ, అవకాశాల్లో భారీ అంతరాలున్నాయి. వాటిని సరిచేసి శ్వేత జాతియేతరులకు సమాన అవకాశాలు కల్పించడంలో మాక్రాన్ ప్రభుత్వం విఫలమవడంతో రావణకాష్టం రగిలింది. మన రాజ్యాంగ పీఠికలో సైతం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చేర్చుకున్నాం. ఈ మూల సూత్రాల అమలులో ఫ్రాన్స్‌కంటే భిన్నమైన పరిస్థితులేవీ మనదేశంలో కనిపించడం లేదు. మణిపూర్‌లో రెండు నెలలుగా చిచ్చు రగులుతూనే ఉన్నా ప్రధాని కనీసం నోరు మెదపకపోవడం చూస్తున్నాం. అమెరికా, ఇతర ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పి 24 గంటలైనా కాకముందే తన మనుషుల అధీనంలో ఉండే భారతీయ ఆర్మీ మేజర్ ఒకరు ఈద్ పండగ రోజున కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లా జదూరా గ్రామంలోని మసీదులోకి చొరబడి అక్కడి వారితో 'జై శ్రీరామ్' అని బలవంతంగా నినాదాలు ఇప్పించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బహుళ సంస్కృతిని కాపాడుకోవాలి. ఈ విషయంలో ఫ్రెంచ్ ప్రజలు చూపిన తెగువ అభినందనీయం. ఫ్రాన్స్ పరిణామాలు మన దేశంతోపాటు అనేక దేశాలకు కనువిప్పు కావాలి. వివిధ జాతులు, మతాలు, వర్ణాలు, వర్గాలతో వైవిధ్యభరితమైన ప్రజానీకమున్న మనదేశం వారి ఆకాంక్షలకు తగినట్టుగా మలచుకోవాలి. ఒకే దేశం, ఒకే జాతి, ఒకే చట్టం, ఒకే సంస్కృతి పేరుతో భారతదేశ బహుళత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలను అనుమతించరాదు.

# సంపద సృష్టితో పేదరికం పోగొట్టాలి

తమ లక్ష్యమని చెప్పారు.

ఆనాడు మా అమ్మ కష్టాలు చూశా..

మహిళలకు ఇప్పటివరకు ప్రకటించిన నాలుగు పథకాలే కాకుండా వీలైనన్ని ఎక్కువ కార్యక్రమాలు చేసే ఆలోచన ఉందని చంద్రబాబు తెలిపారు. వారిని వీలైనన్ని ఎక్కువ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా కుటుంబం, సమాజం రెండూ బాగుపడేలా చూస్తామన్నారు. మహిళాశక్తి అనేది ఎప్పుడూ నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందని.. ఈ విధానం పోవాలనే మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పేరిట మహిళలకు ప్రాధాన్యం కల్పించామని చంద్రబాబు వివరించారు. "కట్టెల పొయ్యిపై మా అమ్మ పడిన కష్టాలు ఎన్నో చూశాను. మా అమ్మ కష్టాలు చూసే ఆనాడు గ్యాస్ స్టవ్‌లు అందించే పథకం తీసుకొచ్చాం. పెరిగిన ధరలతో మహిళలు మళ్లీ కట్టెల పొయ్యికి పరిమితమయ్యేలా ఉన్నారు. సంపద సృష్టి ద్వారా పేదరికం పోగొట్టాలి"అని చంద్రబాబు అన్నారు.

ఒకరి మూరత్వానికి రాష్ట్రం బలికావాలా?

"సంపద సృష్టించే అమరావతిని జగన్ చంపేశారు. ఒకరి మూర?త్వానికి, పిచ్చితనానికి రాష్ట్రం బలికావాలా అమరావతిని రాజధానిగా ప్రకటించకముందు అక్కడ భూమి ధరెంత? రాజధానిగా కొనసాగి ఉంటే ఎంత ఉండేదో ఎవరైనా బేరీజు వేశారా? జీవనాడి పోలవరాన్ని ముంచేస్తే ప్రజల్లో చైతన్యం ఏమైంది కృష్ణా – గోదావరితో రెండు రాష్ట్రాల్లో ప్రతి ఎకరాకు నీళ్లివ్వచ్చు. వైకాపా నేతలు భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లతో వేల కోట్లు దోచేశారు. రైతులు కోలుకోలేని దుస్థితిలో ఉన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గితే ఏపీలో పెరుగుతున్నాయి. కౌలు రైతులు పూర్తిగా నాశనమయ్యారు. అధికారంలో ఉండగా నేనేం చేశానో ప్రజలు చూశారు. నాలుగేళ్లుగా జగన్ ఏం చేస్తున్నారో కూడా బేరీజు వేసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీతో త్వరలోనే పల్లె నిద్ర చేపడతాను" అని చంద్రబాబు తెలిపారు.

# విభిన్న ప్రతిభావంతులైన పిల్లల హక్కులపై బాలల కమిషన్ సమీక్ష



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన పిల్లల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమానికి అధికారులు చేపడుతున్న చర్యలపై బక్కన్న పాలేంలోని టిసిపిసి సెంటర్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొందు సీతారాం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతారాం విభిన్న ప్రతిభావంతుల శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.మాధవి నుండి,అధికారులనుండి జిల్లాలో 18 ఏళ్లు లోపు విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు ఎంతమంది ఉన్నారు,వారిని ఎన్ని రకాలుగా గుర్తించారు,ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు సంఖ్య ఎంత,వీటిపై జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు వివరాలుతో కూడిన రికార్డులుపై అడిగి తెలుసుకున్నారు. విశాఖ జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంధత్వం,చెవుడు,ఆర్థోపెడిక్ ఇబ్బందులు గల పిల్లల కోసం జిల్లాలో ఎన్ని పాఠశాలలున్నాయి, ప్రభుత్వ,ఎన్జీఓ సంస్థల సారధ్యంలో గల పాఠశాలల వివరాలు,విద్యార్థుల సంఖ్యకు సంభందించిన వివరాలపై ఆరా తీశారు. ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం 12(1)(C) ప్రకారం ప్రత్యేక అవసర ప్రాధాన్యత కల్పన విద్యార్థులుగా జిల్లాలో ఎంతమంది విద్యార్థులను ఏ పాఠశాలల్లో చేర్పించారు,వీళ్లకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి ఫీజులు భరిస్తున్నందున ఆయా స్కూళ్లు వివరాలు,ఫీజులు రసీదులుపై ఆరా తీశారు. ప్రత్యేక ప్రాధాన్యత అవసరాలు కలిగిన వివిధ మానసిక ఇబ్బందులతో ఉండే పిల్లల పరిపక్వత మెరుగు పర్చేందుకు శాఖా పరంగా ఎటువంటి చర్యలు చేపడుతున్నారో ఆధారాలతో కూడిన వివరాలు తెలుసుకున్నారు. పుట్టుకతో వచ్చే వివిధ రకాల దివ్యాంగ పిల్లల అభివృద్ధికి, సంక్షేమానికి ఎటువంటి

చర్యలు చేపట్టారు,వారి వివరాలు పై ఆరాతీశారు. కేంద్ర ప్రభుత్వం నూరు శాతం నిధులతో జిల్లాలో నియమించిన స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఎంతమంది, ఎక్కడ ఉన్నారు, జిల్లాలో ఉన్న పాఠశాలల్లో ఈ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ర్యాంప్ లు,ప్రత్యేక మెరుగు దొడ్లు,ప్రత్యేక ఉపకరణాలు తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. ఎన్జీఓ సంస్థలకు ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ సహకారాలుపైన ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు సీతారాం మాట్లాడుతూ సమీక్షలో పిల్లల సంక్షేమం,హక్కులతో ముడి పడి ఉన్న అనేక సమస్యలు,ప్రాధాన్యతలు గుర్తించామని అన్నారు. పరిష్కారానికి కమిషన్ చైర్ పర్సన్ కె.అప్పారావు

సారథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు సిఫారసులు,ఆదేశాలు జారీచేయనున్నట్లు చెప్పారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జే.మాధవి మాట్లాడుతూ ఆంధ్ర

ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమగ్ర సమీక్షలో గుర్తించిన అంశాలు, ఆదేశాలు, సూచనలు మేరకు వీటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సారథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు చేపడతామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్.రాధ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సత్యన్నారాయణ, సి.డి.పి. ఓ.ఎం.శ్రీదేవి, సూపర్ వైజర్లు బి.సరిత, ఎ.లక్ష్మి,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, ఐ.సి.పి.ఎస్.ప్రతినిధి ఎ.ఆనంద్,ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో పురోహితుల సరఫరా వేలం తక్షణం నిలిపివేయాలలి

## ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం డిమాండ్



మధురవాడ (విజయభాను న్యూస్) : ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరం కొండపై వేంచేసినటువంటి శ్రీరమా సహిత వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధానము నందు వివాహాది శుభకార్యములు చేసుకొనుటకు ఒక కాంట్రాక్టర్ వ్యవస్థ ద్వారా టెండర్ పిలవడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికారుల కాళిదాసు ఆధ్వర్యంలో బుధవారం మధురవాడ స్వతంత్రనగర్ శిరిడి సాయిబాబా ఆలయంలో సమావేవం నిర్వహించి తక్షణమే టెండర్ విధానాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ, ప్రభుత్వ పెద్దలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనాదిగా పవిత్ర పుణ్యక్షేత్రాలలో శుభకార్యాలు నిర్వహించుకోవడం మన సనాతన హైందవ ధర్మం. ఆ విధంగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధానంలో వివాహాలు చేసుకోవడానికి హిందూ బంధువులందరూ అదేవిధంగా దేశ విదేశీయులు కూడా ఆసక్తి చూపుతూ ఉంటారని, శ్రీరమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో వివాహం చేసుకుంటే కాంట్రాక్టర్ 5000 రూపాయలు వసూలు చేస్తారు.ఇది దేవాదాయ శాఖ ప్రభుత్వ టెండరు.అలాగని సొంత పురోహితం కలిగినటువంటి ప్రజలు తమ యొక్క పురోహితుడిని వెంటబెట్టుకొని వెళ్ళినప్పుడు కూడా 5000 రూపాయల వసూలు చేయడం హిందూ బంధువులను దోపిడీ చేయడం గానే భావిస్తున్నామని,ఇదే జరిగితే ప్రైవేట్ దేవాలయాల్లో పనిచేసే అర్చకులు,పురోహితులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రజలు హైందవత్వానికి కూడా దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది.

ఇది ఇలాగే కొనసాగితే మిగతా పుణ్యక్షేత్రాలలో కూడా దేవాదాయ ధర్మాదాయశాఖ మరియు ప్రభుత్వం వారు ఇదే అమలు చేస్తే పురోహితుని అర్చకుని యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, కావున ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం తరపున ఈవిధానాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈయొక్క వేలం ప్రకటనను నిలిపివేయుటకు కృషి చేస్తారని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వెలగలేటి సతీష్ కుమార్. రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఈశ్వర ప్రగడ విజయకుమార్ రాజా.రాష్ట్ర కోశాధికారి అంబడిపూడి సుధీర్ కుమార్ శర్మ.. కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షతో సత్వర సేవలు : ఎమ్మెల్యే

వేపాడ : జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో వీలుపర్తి, వావిలపాడు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులుంటే గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి డి.సత్యవంతుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, సర్పంచులు సేనాపతి లీల, బీల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ జి.సత్యంనాయుడు, తహశీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శులు ధనలక్ష్మి, కన్నంనాయుడు పాల్గొన్నారు.

# ఉద్యమంలా మొక్కలు నాటాలి

మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి



జామి : రోడ్లకు ఇరువైపులా, వీధుల్లో, ఖాళీ స్థలాల్లో ఉద్యమంలా మొక్కలు నాటాలని కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఆజాదికా అమృత్ మహొత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలో నిర్మాణంలో ఉన్న విశాఖ – రాయపూర్ జాతీయ రహదారిలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. అందుకు గాను ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి మూడేళ్ల పాటు సంరక్షించాలని సూచించారు. జాతీయ రహదారుల్లో పచ్చదనం కోసం.. ఆహ్లాదకర వాతావరణం కోసం కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకొని ఇళ్ల వద్ద, బడులు వద్ద, కార్యాలయాల వద్ద మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపు మేరకు అన్ని జాతీయ రహదారుల పరిధిలో ప్రత్యేకంగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కొర్లాం – కంటకాపల్లి సెక్షన్ పరిధిలో 24 కిలోమీటర్ల మేర సుమారు మూడు లక్షల మొక్కలు నాటుతున్నామని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సూర్యకళ, ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్టు డిప్యూటీ మేనేజర్ కిరణ్‌కుమార్, తహశీల్దార్ హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రీ–సర్వేలో సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేయాలి

జామి, శృంగవరపుకోట : భూముల రీ – సర్వేలో అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జామి, ఎస్.కోట అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. విజయనగరం ఆర్డీవో ఎం.సూర్యకళతో కలిసి బుధవారం జామి, ఎస్.కోట మండలాల్లో పర్యటించారు. గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరీజేషన్ ప్రక్రియను పరిశీలించారు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని లాగిన్లలో పెండింగ్ ఉన్న పనులను దశల వారీగా పూర్తి చేయాలని.. అప్పుడే అనుకున్న లక్ష్యాలను నిర్ణీత గడువులో చేరుకోగలమని పేర్కొన్నారు. జామి, ఎస్.కోట మండలాల్లో ఇప్పటి వరకు జరిగిన పని వివరాలను ఆయా తహశీల్దార్లను, మండల సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. నివేదికలను పరిశీలించారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు డాల్ఫిన్ డయోగ్నసిస్ సేవలు అబినందనీయం

## జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, జూలై 12: జర్నలిస్టులు వారి యొక్క ఆరోగ్యసమస్యలను పట్టించుకోకుండా వార్తలను వెలుగులోకి తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తారని, వారి యొక్క ఆరోగ్య సమస్యల గురించి ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించిన డాల్ఫిన్ డయోగ్నసిస్ సంస్థ అధినేత డాక్టర్ వి.సురేష్, డాక్టర్ లక్ష్మీ ప్రసున్న లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ నిరంతరం వార్తలను ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడితో పాటు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు ఉంటారని, వారికి జిల్లా యంత్రాంగం కోరిక మేరకు డాల్ఫిన్ డయోగ్నసిస్ సంస్థ ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు అంగీకరించిందన్నారు. ఇందులో భాగంగా గత నెల 10వతేదిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య, శాఖా మాత్యులు శ్రీమతి విడదల రజిని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో గల జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.

డాల్ఫిన్ డయోగ్నసిస్ అదినేత డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ప్రోత్సహంతో జూన్ 10వ తేదిన తమ కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య, శాఖా మాత్యులు శ్రీమతి విడదల రజిని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. సుమారు 150 మంది వరకు అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ఈ హెల్త్ చెకఫ్ క్యాంపునందు బ్లడ్ కౌంటు(సిబిసి), థైరాయిడ్ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటిక్ టెస్టింగ్ , లిఫిడ్ ప్రొఫైల్, యూరిన్ ఎనాలసిస్, రెనాల్ ప్రొఫైల్, ఇ.సి.సి.జి., చెస్ట్ ఎక్సరే , ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలను ఉగితంగా నిర్వహించి సంబంధిత రిపోర్టులను జర్నలిస్టులకు అందజేయడం జరిగిందన్నారు.

# రెండో రోజు కి చేరిన ధర్నా...

## దీక్షా శిబిరం వద్ద సిబ్బంది సమస్యలపై మాట్లాడిన రాష్ట్ర బిసి సేన ప్రధాన కార్యదర్శిమల్లాడి సత్తిబాబు



యానాం, విజయభాను న్యూస్ : నియోజకవర్గంలో కోపరేటివ్ స్టోర్స్ సేల్స్ మేన్స్ గా పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం (కోపరేటివ్ సంస్థ) 30 నెలలుగా జీతాలు అందించకపోవడంతో ఆందోళన చేపట్టారు స్థానిక పరి పాలనాధికారి కార్యాలయం సమీపంలోని ప్రాన్స తిప్ప వాటర్ ట్యాంకు వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగాబుధవారం ఉదయం రాష్ట్ర బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు తన సంఘీభావం తెలిపారు దీక్ష శిబిరం వద్దకు వెళ్లి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు తక్షణమే సమస్యలు పరిష్కరించే విధంగా పుదుచ్చేరి ఎంపీ వి వైద్యలింగంతో మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు కోఆపరేటివ్ సంస్థ సిబ్బంది కి 30 నెలలుగా జీతాలు అందించడం లేదని దీని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు గత కొంతకాలంగా అధికారులు, నాయకులు వేతనాలు అందిస్తామంటూ మాటలు మాత్రమే చెప్పుకుంటూ వచ్చారని వేతనాలు మాత్రం అందించలేదన్నారు తక్షణమే బకాయి వేతనాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ తక్షణమే కట్టాలని, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, లిక్కర్ స్కాం నిందితులపై చర్యలు చేపట్టి విచారణ అనంతరం వచ్చిన సోమ్ముని రికవరీ చేసి ఆ లక్షలాది రూపాయలను అధికారులు వేతనాలు అందించాలని కోరారు యధావిధిగా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు, బియ్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు కోఆపరేటివ్ స్టోర్స్ సేల్స్ మాన్స్ కి హెల్పర్లుగా పనిచేస్తున్న వారిని తక్షణమే గుర్తింపు కలిగించాలని డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని దీక్షా శిబిరం వద్ద సత్తిబాబు మాట్లాడారు

# టోకూరు పంచాయతీ భగ్మరవలస గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన..



అనంతగిరి, విజయభాను న్యూస్ : స్థానిక సర్పంచ్ కిల్లో మోస్య అధ్వర్యంలో జిల్లా పరిషత్ నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు హాజరైనారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ అనంతగిరి జడ్పిటిసి 5 లక్షల నిధులతో భగ్మర వలస గ్రామంలో డ్రైనేజీ నిర్మించి గ్రామభీవృద్ధి కోసం కృషి చేసి పల్లేసీమలు పట్టుకొమ్మలుగా ఉండేలా అభివృద్ధికి తోడ్పటు అందించాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీ చైర్మన్ జలిపల్లి సుభద్ర సహకారంతో...

మరిన్ని నిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సారా దొన్ను పంచాయతీ కార్యదర్శి నక్కా రవికుమార్ సచివాలయ సిబ్బంది శివ త్రినాథ్ సునీత,అమలు, సీపీఎం మండల కార్యదర్శి సోమెల నాగులు సీపీఎం నాయకులు గెమ్మెల దేవన్న వార్డు సభ్యులు శిరగం ప్రసాద్ పూజరి లక్ష్మణ్ గెమ్మెల భీమరాజు వాలంటిర్ దొసుధ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యన ఉంటూ ప్రజాసేవలో

**- త్వరలో యువతకు జాబ్ మేళా నిర్వహణ**

**- శ్రీ భక్తాంజనేయ స్వామికి సానా ప్రత్యేక పూజలు**



కాకినాడ, విజయభాను న్యూస్ : ప్రజల మధ్యన ఉంటూ జీవితకాలం ప్రజా సేవకు పునరంకితం కావాలన్నదే తన ఉద్దేశమని సానా సతీష్ బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సానా సతీష్ బాబు స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాలతో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు సతీష్ చెప్పారు. బుధవారం సతీష్ ను పలువురు ప్రజా నాయకులు ప్రముఖుల ఆయన్ను కలిశారు. తన ఇష్టదైవం శ్రీ భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజాసేవకు పునరంకితం కావాలని నిర్ణయించు కున్నట్టు సతీష్ వారితో చెప్పారు. మంగళవారం స్థానిక రేచర్లపేటలోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తన జీవితంలోని కొత్త ప్రయాణం విజయవంతం కావాలని మొక్కానన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని చెప్పినట్లు తెలిపారు. ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నామని యువత తనకు చెప్పడంతో అతి త్వరలోనే కాకినాడలో మెగా జాబ్ మేళ నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సతీష్ నాయకులకు హామీ ఇచ్చారు.

# ఇండియస్ బ్యాంక్ వారి 48వ శాఖ ప్రారంభం



విజయనగరం, విజయభాను న్యూస్ : ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం జోన్ వారు మంగళవారం కాకలమెట్ట లక్ష్మీపురం (కె.ఎల్.పురం) విజయనగరం వద్ద తమ 48వ శాఖను ప్రారంభించారు. నూతన శాఖను శ్రీ గణేశరామస్ ఎ. ఫీల్డ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ వారు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నందు శ్రీ వెంకట రమణ రావు.సిహెచ్, జోనల్ మేనేజర్, విజయనగరం స్థానిక మేనేజర్లు, సిబ్బంది, బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు మరియు విలువైన ఖాతాదారులు పాల్గొన్నారు.నూతన శాఖ ఆవిష్కరణ సందర్భంగా శ్రీ గణేశరామస్ ఎ. ఫీల్డ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ ఇండియస్ బ్యాంక్ మొత్తం వ్యాపారం 10.00 లక్షల కోట్లు దాటినట్లు తెలిపారు మరియు బ్యాంకింగ్ యొక్క అన్ని ప్రామాణికతలలో ఎఫ్ఎంజి హైదరాబాద్ నెం.1 స్థానంలో ఉందని పేర్కొన్నారు. కాకలమెట్ట లక్ష్మీపురం శాఖ ప్రారంభోత్సవ సందర్భంగా ఇండియస్ బ్యాంక్ యొక్క ఎంఎస్ఎం ఇ రిటైల్స్ రంగాలలోని ఉత్తమ ఖాతాదారులను మరియు డిపాజిటర్లను ఇండియస్ బ్యాంక్, విశాఖపట్నం జోస్ వారు సన్మానించారు మరియు గృహ రుణాలు మరియు ఎంఎస్ఎంఇ మంజూరులను ఖాతాదారులకు అందచేసారు. ఈ సందర్భంగా వెంకట రమణ రావు. సిహెచ్, జోనల్ మేనేజర్ మాటాడుతూ, ఇండియస్ బ్యాంక్, విశాఖపట్నం పరిధిలోనికి ఆరు జిల్లాలు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం మొత్తం ఆరు జిల్లాలలో బ్యాంక్ 48 శాఖలను కలిగి ఉందని, సుమారు రూ.7500 కోట్లు వ్యాపారం నిర్వహించామని ఆయన అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక కాలం లో ఇండియస్ బ్యాంక్, విశాఖపట్నం జోస్ %మీవీజు% క్రింద రూ.50 కోట్లు మరియు వ్యవసాయ-ఆభరణాల రుణాలు రూ.82 కోట్ల వృద్ధికి పైబడి, %ూన+%లు సుమారు రూ.30 కోట్లు వ్యాపర నిర్వహణ జరిగినట్లు వివరించారు. చివరగా కాకలమెట్ట లక్ష్మీపురం శాఖ బ్రాంచి మేనేజర్ సిహెచ్. జగదీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# సమస్యల పరిష్కారానికి "జగనన్న సురక్ష"



గాజువాక (విజయభాను న్యూస్): జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో అన్ని సచివాలయంలకు సంబంధించి తెలుకుల వీధి గ్రౌండ్ లో జీవీఎంసీ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి సీ. డి. ఎమ్. ఏ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ కోటేశ్వర రావు, జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మ, గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మాన్ రెడ్డి గాజువాక జోనల్ జోనల్ కమీషనర్ పొందూరు సింహాచలం, గాజువాక ఎమ్మార్వో పాల్ కిరణ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్స్, 87 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, గాజువాక వార్డ్ సీనియర్ వైస్సార్సీపీ నాయకులు పాల్గొని 87 వ వార్డ్ లో ఉన్న ఆరు సచివాలయం పరిధిలో జగన్ అన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత ఉండి 87వ వార్డులో సంక్షేమ పథకాలు అందని సుమారు 680 మందికి ఇప్పటికి ఉచితంగా సర్టిఫికెట్స్ అందించటం జరిగింది. అలాగే గాజువాక నియోజకవర్గం మొత్తం జగనన్న సురక్షలో 6172 మంది వివిధ రకాల సర్టిఫికెట్లు అప్లై చేయగా వాటిలో ఇప్పటివరకు 4348 సర్టిఫికెట్లు జగనన్న సురక్ష ద్వారా ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికీ, లబ్ది దారులుకు, ప్రతి ఇంటికి , ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు ఇంటి దగ్గరకి వచ్చి అందేలా చూస్తున్న జగనన్న ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజల సంక్షేమ జగనన్న దేయంగా పనిచేస్తున్నారని అర్హులైన ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ఉండాలని జగనన్న కోరిక జగన్ చేస్తున్న ప్రతి పని కి ప్రజలకు పనికొచ్చే విధంగా ఉండాలని,ఆయన సంకల్పంగా చేస్తున్నారని,అవినీతి తావు లేకుండా పనిచేస్తున్నారని జగన్ పాలను కొనియాడారు. అనంతరం క్యాంపు దగ్గర శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ కి ప్రత్యుమ్యానంగా వస్తువులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్పిపి నాయకులు వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, వైసీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి,సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు,సోషల్ మీడియా కన్వీనర్ బొండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్, దాక్ సత్తిబాబు, బద్ద తాత, సచివాలయ సిబ్బంది, వాలంటరీ పోలీస్ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజాం అమృత హాస్పిటల్ లో అరుదైన చికిత్స



ఆస్పత్రిలో చికిత్స సొందుతున్న శిశువు(ఫైల్ ఫొటో)


రాజాం(విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో అమృత హాస్పిటల్ లో అరుదైన చికిత్స జరిగింది. ఈ వివరాలు ఆస్పత్రి ఎండీ గార రవిప్రసాద్ బుధవారం వెల్లడించారు. మే నెల 29న సంతకవిటి మండలం అక్కరాపల్లి గ్రామానికి చెందిన కరగాన వసంత అనే ఏడు నెలల గర్భిణీ పురిటి నొప్పులుతో ఆస్పత్రిలోచేరింది. అప్పటికే కడుపులో బిడ్డ ప్రాణం ప్రమాదకరంగా ఉండడంతో పాటు తల్లికి కూడా ప్రమాదమే అని గుర్తించిన ఆస్పత్రి గైనికాలజిస్ట్ గార సూర్య శైలజ వెంటనే ఆపరేషన్ చేయగా 800 గ్రాముల బరువుతో ఆడ శిశువు జన్మించింది. బిడ్డ ఏడో నెలలో పుట్టడంతో పాటు బరువు కూడా తగినంత లేకపోవడంతో బిడ్డ బ్రతికే అవకాశం లేదని గుర్తించిన అక్కడి వైద్యులు ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు ప్రారంభించారు. 44 రోజులు పాటు గైనిక్ సూర్యశైలజతో పాటు చిన్నపిల్లల వైద్యాలు డాక్టర్ వావిలపల్లి అప్పలనాయుడులు మెరుగైన వైద్యం చేస్తూ శిశువు ప్రాణాలు కాపాడారు. బిడ్డ ఆరోగ్యంగా జీవించడంతో పాటు 1500 గ్రాములకు బరువు పెరగడంతో బుధవారం తల్లీబిడ్డలకు డిశ్చార్జ్ ఇచ్చారు. పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ ద్వారా తల్లీ బిడ్డల ప్రాణాలు కాపాడిన వైద్యులను శిశువు తండ్రి గౌరీశ్వరరావుతో పాటు పలువురు అభినందించారు.




ఆరోగ్యంగా ఉన్న శిశువుతో పాటు తల్లిని మీడియాకు చూపిస్తున్న అమృత హాస్పిటల్ వైద్యులు

# హెరిటేజ్ పాడిరైతులకు మెరుగైన సేవలకు నూతన పాలసేకరణ కేంద్రాలు

## డెయిరీ మేనేజర్ కూంద్రపు శేషు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : హెరిటేజ్ పాడిరైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూంద్రపు శేషు అన్నారు . బుధవారం మునగపాక మండలం పల్లపు అనంతపురం గ్రామంలో నూతన పాల సేకరణ కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ లో పాలు పోసిన పాడిరైతుల పాడిపశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడునని తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ పాడిరైతులకు అండగా ఉంటుందన్నారు. హెరిటేజ్ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ , రామారావు , శ్రీలక్ష్మి మొదలైన రైతులు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమతో రైతులకు అధిక ఆదాయం

పొందూరు, విజయభాను న్యూస్ : పట్టు పురుగుల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారి సిహెచ్.కె.రత్నకుమారి తెలిపారు. మండలంలోని రాపాకలో 'పట్టు బడి రైతు శిక్షణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంర్భంగా ఉత్సాహవం తమైన రైతులు పట్టు పరిశ్రమపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా అధిక దిగుబడులను సాధించి ఆదాయాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. రైతులకు రేరింగ్ షెడ్డు నిర్మాణానికి ఎస్సి, ఎస్టిలకు రూ.3.60 లక్షలు, బిసి, ఇతర రైతులకు రూ.3 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.

అలాగే మల్బరీ మొక్కలకు ఎస్సి, ఎస్టిలకు రూ.22,500లు, బిసి, ఇతరులకు రూ.18,750 అందిస్తుందని పేర్కొన్నారు. పట్టు గూళ్లను జిల్లా పట్టుపరిశ్రమ కార్యాలయం వద్ద అమ్మకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.

# పొలంబడిలో శిక్షణ ఇస్తున్న ఏఓ అనురాధ పండా



సాలూరు విజయభాను న్యూస్ : సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలో రైతులు తాము పండించే పంటల్లో కలుపు నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిణి(ఏఓ)అనురాధ రైతులకు వివరించారు. బుధవారం ఉదయం మండలంలోని మామిడిపల్లి రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో పలువురు రైతులతో కలిసి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వరినారు మళ్ల దగ్గరికి వెళ్లిన ఏ ఓ నారు ఏపుగా పెరిగేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వరినారు వేసే ముందు పొలంలో పచ్చి రొట్టవేసి ఏపుగా పెంచితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. యూరియా వాడకం, కలుపు నివారణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. వరి నారును తియ్యటానికి వారం రోజుల ముందు రెండు కిలోల యూరియాను వరి మడిలో జల్లడం వలన నారు బలంగా, ఆరోగ్యంగా ఎదుగు తుందన్నారు. అలాగే వరి చేను పండించే పొలాల్లో పచ్చిరొట్ట, ఎరువులు వెయ్యటం వలన అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని, అంతేకాకుండా రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించ వచ్చున్నారు. రైతులు పచ్చిరొట్ట ఎరువులను వాడటం మంచిదని, దానివల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా భూసారం పెరుగుతుందని, ఖర్చు తగ్గు తుగ్గుతుందన్నారు. అదేవిధంగా వరి పైరును ఆశించే తెగుళ్లు, చీడ, పీడల గూర్చి వివరించారు. కార్యక్రమంలో వీఏఏ సంధ్యతో పాటు పలువురు రైతులు భూస తౌడు, తడుతూరి సూరిబాబు, మరికొంతమంది రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.



# ఆగురూలో జగనన్న సురక్ష కార్యక్రమాలు



రాజాం (విజయభాను న్యూస్) : మండలంలో ఆగూరు గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాజాం ప్రత్యేకాధికారి బి.సుధాకర్ ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ కోనారి అనూష, రాజాం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కోనారి అప్పారావు చేతులుమీదుగా లబ్దిదారులకు సురక్ష ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఏ ఒక్కరికి సేవలు ఆగకూడదనే ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష నిర్వహిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరరావు, తహశీల్దార్ ఎస్.కే.రాజు, పంచాయతీ కార్యదర్శి రత్నమాలిక, వీఆర్ఓ అబ్బాసు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంశెట్టి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం



ఆనందపురం (విజయభాను న్యూస్) : మండలం లో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం లో పలు ప్రాంతాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని పాదయాత్ర లో ఇచ్చిన మాటకు కట్టుబడి గెలిచాక నవ రత్నాలు తో పాటు చాలా సంక్షేమ పథకాలు పెట్టి వాటిని ఎలాంటి మధ్య వర్తిత్వం లేకుండా ప్రజలకు నేరుగా అందిచి పేదలు కళ్ళలో ఆనందం చూసి పాలనలో నూతన విప్లవానికి మార్పు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారే అని అందించిన ఆ పాలనతో ఇంకా సంతృప్తి చెందక నేడు జగనన్న సురక్ష అనే కార్యక్రమం కి రూపకల్పన చేసి అర్హత ఉన్న ఆ ఒక్క శాతం లబ్ధిదారు కూడా పథకాలు అందకుండా ఉండకూడదని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు అధికారులను సచివాలయం సిబ్బంది ని నేరుగా మీ వద్దకే పంపి మీ సమస్యలను గుర్తించి 11 రకాల సర్టిఫికేట్ లు అందివ్వడం జరుగుతుంది ఇలాంటి మంచి పాలన మీకు మరల మరల అందించాలన్నదే జగనన్న ఆలోచన మీకు తెలుసు గత పాలనకు జగనన్న పాలనకు మధ్య ఎంత తేడా ఉందో అని మీకు అన్నం పెట్టే జగనన్న కావాలి గాని సున్నం పెట్టే గత పాలకులు లాంటి వారు కాదు కనుక పేదలు సంతోషంగా బ్రతకాలి అంటె మళ్ళీ మీరంతా అబిమానాన్ని వైసిపి పార్టీ పై చూపి 2024 లో జగనన్న ని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు బాగంగా ఆనందపురం మండలం కనుమాం పంచాయతీ లో 182 మంది లబ్ధిదారులు కు పలు రకాల సర్టిఫికేట్ లు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - ఆనందపురం మండలం వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణకాండ ఆపాలని 13న కొవ్వొత్తుల ప్రదర్శన




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్ల అగ్ని జ్వాలలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకొని నిలుపుదల చేయాలని నజరేన్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. దక్షిణ నియోజకవర్గం పరిధి విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫౌండర్ జోసెఫ్ ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన గురువారం సాయంత్రం 5 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తుల నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. మణిపూర్ లో కులమత బేధాలతో మారణ హోమం సృష్టిస్తున్న నేపథ్యంలో అక్కడ ప్రజల ఆర్తనాదాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టకపోవడం దురదృష్టకర మన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి స్పందించి అల్లర్లు నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ అనిల్ పాల్, పాస్టర్ విల్సన్ బాబు, శ్రీకాంత్ జేమ్స్, డేవిడ్, రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ తరంగ తదితరులు పాల్గొన్నారు.

# చమురు సంస్థల పైపు లైన్లో పనులను శరవేగంగా పూర్తి చేయాలి

## బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు



యానాం, విజయభాను న్యూస్: కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజకవర్గ పరిధిలో చములు సంస్థల ద్వారా సముద్రం మార్గం నుండి ఏర్పాటైన పైపులైన్లను పనులను వెంటనే ఎటువంటిఆటంకం కలగకుండా పూర్తిచేయాలని సంబంధిత సంస్థల కాంట్రాక్ట్ లను కోరిన బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు. ఇప్పటికే పైపులేని పనులు ఆలస్యమైందని వెంటనే పనులు పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని, మల్లాడి సత్తిబాబు కోరారు.

# వాలంటీర్ల గురించి పవన్ కళ్యాణ్ అన్నది ఏంటి - జనసేన మురళి మాట



అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి మండలం గ్రామాల్లో, పట్టణాల్లో ఉండే ప్రతి ఒక్కరి డేటా వాలంటీర్ల చేతికి వెళ్ళిపోయింది. వాళ్ళు వైసీపీ వాళ్లకు అందిస్తే వారి ద్వారా ఆ పార్టీలోని అసాంఘిక కార్యకలా పాలు చేసే వాళ్ళ చేతికి వెళ్ళి పోయింది. వాళ్ళు ఆడవారిని ఇబ్బందులు పెట్టడానికి, ఆస్తులు దోచు కోడానికి ఈ డేటా వాడుకుంటున్నారు అని కేంద్ర నిఘా వర్గాలు చెప్పాయి అన్నారు. ఆడ పిల్లలు, మహిళలు కనపడకుండా పోవడానికి వైసీపీ నాయకుల హస్తం కూడా ఉందని కేంద్రం హెచ్చరించింది అని అన్నారు...

**వైసీపీ వారు చేస్తున్న ప్రచారం:**

పవన్ కళ్యాణ్ వాలంటీర్లను అవమానించాడు, అమ్మాయిలను కిడ్నాప్ చేస్తున్నారు, వేధిస్తున్నారు అని అన్నాడని ప్రచారం చేస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ ఇంకో అడుగు ముందుకువేసి వాలంటీర్లను బ్రోకర్లు అనేశాడు. ఇక్కడ వాలంటీర్లు గమనించాల్సింది అసలు మిమ్మలి ఎవరు చులకనగా మాట్లాడుతున్నారో అని. పవన్ కళ్యాణ్ ఏ ఒక్క వాలంటీర్ ను చులకనగా అనలేదు. మిమ్మల్ని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి వైసీపీ వాళ్ళ స్వార్థానికి వాడుకుంటుంది. జీతాలు పెంచండి అని మీరు రోడ్ ఎక్కితే వైసీపీ వాళ్ళు మీకిచ్చిన బహుమతి ఏంటి? జగన్ రెడ్డి మీకిచ్చిన ప్రతిఫలం ఏంటి? మీది అసలు ఉద్యోగమే కాదు, ఊర్లలో ఉండి వైసీపీ పార్టీ కార్యక్రమాలు పబ్లిసిటీ చేస్తున్నందుకు మీకిచ్చే భృతి అన్నాడు.. ఉన్నత చదువులు చదివిన మీ శక్తిని వాడుకుని మిమ్మల్ని ఊరికే పరిమితం చేసింది ఎవరు? ప్రతిభ ఉన్న యువతకు ఏడాదికి పది లక్షల ఆర్థిక సాయం చేసి పరిశ్రమల స్థాపన చేయిస్తా అని హామీ ఇస్తున్న నాయకుడు ఎవరు? ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించండని. అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి అన్నారు,



యానంలో మున్సిపల్ ఉద్యోగులు సంఘం విధులకు ఒక గంట పర్మిషన్ తీసుకుని కోపరేటివ్ స్టోర్స్ సిబ్బందికి మద్దతు ప్రకటించారు

# జనసేన వీర మహిళల ప్రతాపం చూపిస్తాం




గాజువాక (విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యవస్థలో ఉన్న లోపాలను ప్రశ్నిస్తే, మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగ ప్రశాంతి, లీగల్ సెల్ ప్రతినిధి కళావతి అన్నారు. గాజువాక లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ను విమర్శించే ముందు వైసీపీ నేతల స్థాయి తెలుసుకోవలన్నారు. వైసీపీ నేతల విమర్శలు కొనసాగితే, జనసేన వీర మహిళల ప్రతాపం చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంక మురళీ దేవి, లంక లత తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.2,00,000/- విరాళం





అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కాకినాడ జిల్లా తుని కి దర్శిపూడి.వెంకటేశ్వర్లు రూ.1,01,116/- విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్ కాపారపు.శివ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఫిబ్రవరి 22వ తేదీన దర్శిపూడి వెంకటేశ్వర్లు జయలక్ష్మి పేరున అన్నదానం జరిపించ వలసిందిగా కోరారు.

అదేవిధంగా గాజువాక కు చెందిన డాక్టర్ జమ్మలమడక.రమణ ప్రసాద్ రూ.1,00,001/- విరాళమును దేవస్థానం పిఆర్వో విభాగం అధికారి. పోల్నాటి. లక్ష్మీనారాయణ కు అందజేసి ప్రతీ సంవత్సరము దీనిపై వచ్చు వడ్డీతో వైశాఖ శుద్ధ అష్టమి రోజున సువత్సలా దేవి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను ఇరువురిని సూపరింటెండెంట్ శివ,పిఆర్వో విభాగం అధికారి లక్ష్మీనారాయణ అభినందించారు.

# సెకండ్ సింగిల్ పూర్తిగా వచ్చేసింది



చిరంజీవి హీరోగా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోళా శంకర్' చిత్రం నుండి మంగళవారం సెకండ్ సింగిల్ విడుదలైంది. రెండు రోజుల క్రితం దీనికి సంబంధించిన ప్రోమో విడుదలచేశారు. తాజాగా పూర్తి లిరిక్స్‌తో ఉన్న పాటను విడుదలచేశారు. 'జామ్ జామ్ జజ్జనక' అనే పల్లవితో సాగిన ఈ పాటలో చిరంజీవి డ్యాన్స్ అభిమానులకు ఖుషీ చేస్తోంది. పార్టీ సాంగ్‌గా ఆకట్టుకునే ట్యూన్‌తో అలరించే లిరిక్స్‌తో ఈ పాట సాగింది. అనురాగ్ కులకర్ణి, మంగ్లీ ఆలపించిన ఈ సాంగ్‌ని కాసర్ల శ్యామ్ రచించారు. ఈ మూవీలో తమన్నా భాటియా హీరోయిన్‌గా నటిస్తుండగా కీర్తి సురేష్ చిరంజీవికి చెల్లెలి పాత్రలో నటిస్తోంది. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీని ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆగష్టు 11న ఈ చిత్రం విడుదలకానుంది.

# రాజకీయాల్లోకి వస్తే నటించను..

## వీఎంఐ ఆఫీస్ బేరర్లతో విజయ్



ప్రముఖ నటుడు విజయ్ మంగళవారం నాడు చెన్నైలో జరిగిన విజయ్ మక్కల్ ఐయక్కం (వీఎంఐ) ఆఫీస్ బేరర్ల సమావేశంలో పాల్గొన్నారు. తమిళనాడులో దీనిపై ఇది చర్చనీయాంశమైంది. భవిష్యత్‌లో రాజకీయ నాయకుడిగా రావాలా? లేదా నటుడిగా కొనసాగాలా? అనే అంశంపై తేల్చుకునేందుకే ఆయన ఈ సమావేశానికి హాజరైనట్లు సమాచారం. 'రాజకీయాల్లోకి ప్రవేశిస్తే ఇక అక్కడ నుంచి సినిమాల్లో నటించను. సినిమాల్లో నటిస్తున్నంత కాలం రాజకీయాల్లోకి రాను' అని ఆయన అన్నట్లు వీఎంఐ ఆఫీస్ బేరర్ ఒకరు తెలిపారు. విజయ్ నటించిన 'లియో' చిత్రం అక్టోబరులో విడుదల కానుంది. వెంకట్ ప్రభు దర్శకత్వంలో మరో చిత్రాన్ని కూడా ఆయన చేయాల్సివుంది. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయన రాజకీయ ప్రవేశం చేసేవీలుందని అభిమానులు చెబుతున్నారు.

# ఖలేజా టైటిల్..

## అత్యాశకు పోయి రూ.10లక్షలు పోగొట్టుకున్నారు



మహేశ్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఖలేజా' 2010లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేదు. కానీ, మహేశ్‌బాబు బాడీ లాంగ్వేజ్, కామెడీ టైమింగ్‌ను ఒక భిన్న కోణంలో చూపించి, అభిమానులను అలరించింది. అయితే, ఈ సినిమా విడుదల సమయంలో టైటిల్‌పై వివాదం నెలకొంది.

మొదట ఒప్పుకొన్నారు + 'ఖలేజా' టైటిల్‌ను ఓ వ్యక్తి నిర్మాతల మండలిలో ముందే రిజిస్టర్ చేసుకున్నారు. మహేశ్ మూవీకి చిత్ర బృందం ఈ టైటిల్‌ను ప్రకటించేసరికి సదరు వ్యక్తి తన వద్ద ఉన్న ఆధారాలను తీసుకుని న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. సినిమా విడుదల కాకుండా 'ఇంజెక్షన్' ఆర్డర్ ఇవ్వాలని న్యాయ మూర్తిని కోరారు. అన్ని పత్రాలను పరిశీలించిన న్యాయమూర్తి 'ఖలేజా' టైటిల్‌ను రిజిస్టర్ చేసుకున్న వ్యక్తికి ఒక సూచన చేశారు. 'వాళ్లు ఇప్పటికే షూటింగ్, ప్రచార కార్యక్రమాలు పూర్తి చేశారు. సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సమయంలో సినిమా విడుదల కాకుండా ఆపమంటూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదేమో. నష్టపరిహారం కోరడం ద్వారా మీకు న్యాయం చేయవచ్చు. మీరు ఎంత కోరుకుంటున్నారో చెప్పండి' అని అడిగారు. తుది తీర్పును భోజన విరామం తర్వాత ప్రకటిస్తానని న్యాయమూర్తి చెప్పారు. దీంతో సదరు వ్యక్తి రూ.10లక్షలు పరిహారం కింద కోరారు.

'ఖలేజా' నిర్మాతలు కూడా రూ.10లక్షలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. న్యాయ మూర్తే స్వయంగా పరిహారం ఇప్పిస్తానని చెప్పడంతో టైటిల్ రిజిస్టర్ చేసుకున్న వ్యక్తి తన మనసు మార్చుకున్నారు. విరామానంతరం కోర్టు మళ్లీ ప్రారంభం కాగా, తనకు రూ.10లక్షలు కాదని, రూ.25లక్షలు ఇవ్వాలని కోరారు. దీంతో కొద్దిసేపు వాదోపవాదనలు జరిగాయి. తొలుత రూ.10లక్షలు తీసుకునేందుకు అంగీకరించి ఆ తర్వాత మాట మార్చిన విషయం న్యాయమూర్తికి తెలిసింది. దీంతో ఆయన స్పందిస్తూ 'ఇప్పుడే ఈ కేసుపై పూర్తి విచారణ చేపట్టలేం. అలాగే తుది నిర్ణయమూ తీసుకోలేం. మరికొన్ని ఆధారా లను పరిశీలించాల్సి ఉంది. అప్పటివరకూ సినిమా ఆగకుండా కోర్టు ఆపలేదు. ఈ కేసుకు సంబంధించి పూర్తి ఆధారాలతో మళ్లీ రండి. అప్పటివరకూ మీ పిటిషన్ డిస్మిస్ చేస్తున్నా' అంటూ న్యాయమూర్తి తీర్పు ప్రకటించడంతో 'ఖలేజా' టైటిల్‌ను రిజిస్టర్ చేసుకున్న వ్యక్తి ఆశ్చర్యపోయారు. మరోవైపు సినిమాకు ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా 'మహేశ్ ఖలేజా' అంటూ చిత్ర బృందం సినిమాను విడుదల చేసింది. అప్పట్లో పలు సినిమాల టైటిల్స్ విషయంలో ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ కేసును వాదించిన న్యాయవాది కూడా పలు ఇంటర్వ్యూల్లో ఈ విషయాన్ని పంచుకున్నారు. ఇలాంటి సమయంలో చాలా మంది దర్శక-నిర్మాతలు తెలివిగా తాము అనుకున్న టైటిల్ ముందు హీరో పేరు పెట్టి సినిమాలను విడుదల చేస్తున్నారు.

ఇక మహేశ్‌బాబు కొత్త సినిమా విషయానికొస్తే, త్రివిక్రమ్ దర్శకత్వంలో ఆయన 'గుంటూరుకారం' చిత్రంలో నటిస్తు న్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపు కొంటోంది. శ్రీలీల కథానాయిక.

# లావుగా ఉన్నావ్.. సన్నగా అవ్వండి అన్నారు

## 'బలగం' కావ్య



బాడీ షేమింగ్‌ను.. సినీ ఇండస్ట్రీలో చాలామంది నటీనటులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే దీనిపై పలు సందర్భాల్లో మాట్లాడారు. తాజాగా మరో నటి ఈ విషయంలో తనకు జరిగిన అవమానం గురించి చెప్పింది. తన శరీరాకృతిపై అవహేళనలు ఎదుర్కొన్నట్లు తెలిపింది. దీంతో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. బాలనటిగా ఇండస్ట్రీకి వచ్చి.. 'బలగం'తో మంచి గుర్తింపు తెచ్చుకుంది కావ్యా కల్యాణ్ రామ్ ప్రస్తుతం శ్రీసింహా హీరోగా తెరకెక్కుతోన్న 'ఉస్తాద్ 'లో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న కావ్య.. హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో తాను ఎదుర్కొన్న చేదు అనుభవం గురించి చెప్పింది. ఓ సినిమా ఆడిషన్స్‌కు వెళ్తే దర్శక నిర్మాతలు బాడీ షేమింగ్ చేశారని తెలిపింది. 'మీరు చాలా లావుగా ఉన్నారు. ఇలా ఉంటే అవకాశాలు రావు. సన్నగా అవ్వండి' అని హేళన చేసినట్లు చెప్పింది. తాను మాత్రం అవేవి పట్టించుకోకుండా ముందుకు సాగుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరలవుతున్నాయి.

ఇక బాల నటిగా ఎన్నో సినిమాల్లో నటించిన కావ్య కల్యాణ్ రామ్ (గతేడాది విడుదలైన 'మసూద'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత 'బలగం'తో సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. మరికొన్నిరోజుల్లో 'ఉస్తాద్'తో పలకరించడానికి సిద్ధమైంది. ఫణిదీప్ దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాలో ప్రముఖ దర్శకుడు గౌతమ్ మేనన్ ఓ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రామ్ చరణ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

# 'గేమ్ ఛేంజర్' అప్‌డేట్ చెప్పిన దర్శకుడు



శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ నటిస్తోన్న తాజా చిత్రం సినిమా 'గేమ్ ఛేంజర్' తాజాగా శంకర్ ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్‌ను పంచుకున్నారు. రామ్ చరణ్ నటిస్తోన్న కొత్త సినిమా 'గేమ్ ఛేంజర్' ఇప్పటికే కొన్ని షెడ్యూళ్లు పూర్తి చేసుకున్న దీని అప్‌డేట్స్ కోసం రామ్ చరణ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర దర్శకుడు శంకర్ షూటింగ్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్‌ను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. దీంతో 'గేమ్ ఛేంజర్' ట్రెండింగ్‌లోకి వచ్చింది. షూటింగ్ తిరిగి ప్రారంభమైనట్లు తెలిపిన ఆయన.. ప్రస్తుతం యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు చెప్పారు. షూటింగ్ స్పాట్‌లో ఉన్న ఫొటోను కూడా షేర్ చేశారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరలవుతోంది. 'కేజీఎఫ్'లో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు చేసిన అన్బు, అరివులు 'గేమ్ ఛేంజర్' కోసం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమాలో ఫైటింగ్ సీన్స్‌పై అంచనాలు పెరిగాయి. ఇవే ఈ మూవీలో హైలైట్ కానున్నాయని సమాచారం.దిల్ రాజు నిర్మిస్తున్న 50వ సినిమా కావడంతో బడ్జెట్ విషయంలో ఆయన ఎక్కడా రాజీ పడకూడదని నిర్ణయించుకున్నారట. పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. ఇందులో చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నాడనే టాక్ వినిపిస్తోంది. రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ నటిస్తోన్న ఈ చిత్రానికి తమన్ స్వరాలు అందిస్తున్నారు. శ్రీకాంత్, అంజలి, ఎస్.జే.సూర్య, సునీల్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'బేబి' కథ విన్నాక నా జీవితమే గుర్తొచ్చింది




"అవకాశం కోసం ఎన్నో ఆఫీసులు తిరిగాను. ఆడిషన్స్ ఇచ్చాను. ఎనిమిదేళ్ల కష్టం తర్వాత ఊహించని రీతిలో కథానాయికగా ఓ గొప్ప అవకాశం వచ్చింది. అదే 'బేబి' చిత్రం. ఇంత మంచి కథలో భాగం అవుతానని కలలో కూడా అనుకోలేద"న్నారు వైష్ణవి చైతన్య. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందు కొస్తున్న సందర్భంగా హైదరా బాద్‌లో ముచ్చటించారు.

"కొన్ని విషయాలు విన్నప్పుడు ఎలా స్పందించాలో కూడా అర్థం కాక అలా ఉండిపోతాం. 'బేబి' అవకాశం దక్కేవరకూ నా పరిస్థితి అదే. అప్పటివరకు నేనొక యూట్యూబర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గానే తెలుసు.

కథానాయిక కావాలనే లక్ష్యంతో పరిశ్రమకొచ్చా. ఎనిమిదేళ్లైనా అది నెరవేరకపోవడంతో యూట్యూబర్‌గానే ఉండిపోతానేమో అనుకునేదాన్ని. ఆ దశలో సాయిరాజేశ్ ఈ కథ చెప్పినప్పుడు షాక్‌కి గురయ్యా. ఈ పాత్రని నేను చేయగలనా? అనే సందేహం కూడా వచ్చింది. కానీ దర్శకుడే నన్ను నమ్మి, చేయగలవంటూ ధైర్యం చెప్పారు".

"ఇందులో ఒక బస్తీలో పుట్టి పెరిగిన అమ్మాయి పాత్రలో కనిపిస్తా. నేనూ బస్తీ అమ్మాయినే. మేం ఉండేది హైదరాబాద్ లోని చాంద్రాయణగుట్టలో. కథ వింటున్నప్పుడు నా జీవితమే గుర్తొచ్చింది. ఈ సినిమాలోని ఏదో ఒక అంశం ప్రతి ప్రేక్షకుడికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. రెండు కోణాల్లో సాగే పాత్రలో కనిపిస్తాను".

"ఈ సినిమాలోని చాలా సన్ని వేశాలు లోతుగా ఉంటాయి. వాటిని చేసేటప్పుడు అటూఇటూ కాకుండా చేయాలి. అందకోసం నేను, ఆనంద్ దేవరకొండ, విరాజ్ ముగ్గురం కలిసి మాట్లాడుకుని సిద్ధమయ్యేవాళ్లం. ఆ ఇద్దరూ చక్కటి సహకారం అందించారు.'బేబి' అనే పేరు ఈ సినిమాకి ఎందుకు పెట్టామనేది కూడా ఓ సన్నివేశంలో ఉంటుంది.

ఇది సంగీత ప్రధానంగా సాగే సినిమా. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్‌తో ఇదివరకు ఓ ఆల్బమ్ కోసం పనిచేశా". "కథా నాయికగా తెలుగమ్మాయిలకి అవకాశాలు ఇవ్వరనే ప్రచారం ఎందుకు వచ్చిందో తెలియదు.

ఆ ప్రచారంవల్లే చాలా మంది సినిమాలకి దూరంగా ఉంటున్నారు. ప్రయత్నిస్తే తప్పకుండా అవకాశం వస్తుంది. నటనకి ప్రాధాన్యం ఉందంటే ఆ పాత్ర గ్లామర్‌గా ఉందా, డీ గ్లామర్‌గా ఉందా అనే విషయాన్ని అస్సలు పట్టించుకోను".

# విండీస్‌తో టెస్టు సిరీస్..

## 21 ఏళ్ల జైత్రయాత్రను భారత్ కొనసాగించేనా..?



దాదాపు నాలుగేళ్ల తర్వాత విండీస్ - భారత్ జట్ల మధ్య టెస్టు సిరీస్‌కు రంగం సిద్ధమైంది. చివరిసారిగా 2019లో విండీస్ పర్యటనకు టీమ్‌ఇండియా వెళ్లింది. గతేడాది భారత్‌కు విండీస్ వచ్చినా టెస్టు సిరీస్ ఆడలేదు. రోహిత్ శర్మనాయకత్వంలోని టీమ్‌ఇండియా (ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. అయితే, గత 21 ఏళ్ల కాలంలో ఇరు దేశాల మధ్య ఎనిమిది సిరీస్‌లు జరిగాయి. అన్నింటినీ టీమ్‌ఇండియానే గెలుచుకోవడం గమనార్హం. చివరిసారిగా భారత్‌పై వెస్టిండీస్ 2001/2002 సీజన్‌లో టెస్టు సిరీస్‌ను సొంతం చేసుకుంది. అప్పటి నుంచి ఒక్కసారి కూడా విండీస్ గెలవలేకపోయింది.

ఇప్పటి వరకు ఇరు జట్లూ 98 టెస్టుల్లో తలపడగా విజయాల్లో భారత్ (22) కంటే విండీస్ (30) ఆధిపత్యంలో ఉంది. ఇక కరేబియన్ మైదానంలో 51 మ్యాచుల్లో ఆడగా.. విండీస్ 16 విజయాలు, భారత్ 9 విజయాలను నమోదు చేసింది. మరో 26 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. సిరీస్‌ల గణంకాల ప్రకారం.. విండీస్-భారత్ జట్ల మధ్య 24 టెస్టు సిరీస్‌లు జరిగాయి. ఇందులో 12 సిరీస్‌లను వెస్టిండీస్ సొంతం చేసుకోగా.. భారత్ 10 సిరీస్‌లను గెలుచుకుంది.

మరో రెండు డ్రాగా ముగిశాయి. 2000వ సంవత్సరం ముందు వరకు విండీస్ ఆధిపత్యం ప్రపంచానికి తెలిసిందే.

ఆ సమయంలో ఆ జట్టుపై విజయం సాధించడమంటే మాటలు కాదు. అయినా భారత్ రెండుసార్లు సిరీస్‌ను సొంతం చేసుకుంది. కానీ, 2002/2003 సీజన్ నుంచి విండీస్‌తో ఆడిన అన్ని సిరీస్‌లను భారత్ గెలుచుకుంది.

# జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

## – సిడిఎంఎ. పి కోటేశ్వరరావు



గాజువాక **(విజయభాను న్యూస్) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని సిడిఎంఎ, జిల్లా అధికారి పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గాజువాక జోన్ 87వ వార్డు పరిధిలోని వడ్లపూడి లో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిఎంఎ మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలని తెలుసుకొని పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అర్హులైన వారికి అందులో 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 87 వార్డులో వాలంటీర్లు, గృహసారదులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అవసరమయ్యే సర్టిఫికెట్ల కొరకు పరిశీలించగా 1050 మందికి వివిధ సర్టిఫికెట్ల అవసరం రాగా ప్రస్తుతం 660 సర్టిఫికెట్లు సిద్ధం చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన సర్టిఫికెట్లు త్వరలోనే సచివాలయాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష అనే కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి వారికి కావలసిన సర్టిఫికెట్లు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తదుపరి గాజువాక శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన మనిషి మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని తద్వారా ఎంతో మందికి 11 రకాల సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి బహుత్రా కార్యక్రమం దేశంలోనే ఎక్కడా నిర్వహించడం లేదని ఇది మన రాష్ట్ర ముఖ్యమంత్రి సహృదయంతో తీసుకున్న నిర్ణయం అని తెలిపారు. పేద ప్రజలు అధికారుల చుట్టూ తిరగకుండా అధికారులే మన వద్దకు వచ్చి మనకు కావలసిన సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు.

అనంతరం సిడిఎంఎ, జిల్లా అధికారి పి.కోటేశ్వరరావు సబ్బవరం, పెద్ద ముసుడివాడలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన ఇక్కడ నిర్మిస్తున్న ఇండ్ల వివరాలు, పని జరిగే విధానం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న ఇండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని అందుకు కాలనీ నిర్మాణం వేగవంతం చేయాలని అవసరమైతే అదనపు కార్మికులను ఏర్పాటు చేసి పని వేగం పెంచాలని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు వైయస్సార్సీపి గాజువాక ఇన్చార్జ్ తిప్పల దేవాన్ రెడ్డి, జోన్ 6 జోనల్ కమిషనర్ సింహాచలం, గాజువాక తహసిల్దార్, పలువురు జిల్లా అధికారులు, లబ్ధిదారులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### విశాఖపట్నం పోర్టు అథారిటీ హెచ్పీసీఎల్ మధ్య

# ఎం ఓ యు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ పోర్టు అథారిటీ మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఎంవోయూ కుదిరింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు ఐఏఎస్ మరియు హెచ్.పీ.సీ.ఎల్ సీజీఎమ్(రిటైల్) సింగుపల్లి హరిప్రసాద్ ఈ ఒప్పంద పత్రాల పైన పోర్టు కార్య నిర్వాహక కార్యాలయంలో బుధవారం సంతకం చేశారు. ఓ ఎస్ టి టి లో రెండు అదనపు బ్రెస్టింగ్ డాల్ఫిన్స్ నిర్మాణం కోసం ఒప్పందం జరిగింది. ఇందుకోసం 13.36 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నారు. మధ్యస్థ నౌకలను హ్యాండిల్ చేసేందుకు అనువుగా ఈ బెర్తు సామర్థ్యాన్ని 8.3 ఎం ఎం టి పి ఏ నుంచి 15 ఎం ఎం టి పి ఏ వరకు ఈ ఒప్పందంలో భాగంగా పెంచనున్నారు. పనులు అప్పగించినప్పటి నుంచి 18 నెలల కాలంలో ఇది అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ కార్యదర్శి టి వేణుగోపాల్ ఈ అంశాన్ని అధికారికంగా ధృవీకరించారు.

## తెలుగు రాష్ట్రాలకు విపత్తు నిర్వహణ నిధులు విడుదల

దిల్లీ: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వీటి ప్రభావం అధికంగా ఉంది. వరదల కారణంగా పలు రాష్ట్రాలు భారీ నష్టాన్ని చవిచూస్తున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు విపత్తుల ప్రతిస్పందన నిర్వహణ నిధులను విడుదల చేసింది. 22 రాష్ట్రాల్లోని రాష్ట్ర విపత్తు స్పందన నిధి కోసం మొత్తంగా రూ.7532 కోట్లు విడుదల చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.493.60 కోట్లు కేటాయించగా.. తెలంగాణకు రూ.188.80కోట్లు కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సిఫార్సు మేరకు ఎస్‌డీఆర్ నిధులు (%ాణ=ఖీ%) విడుదల చేసినట్లు ఆర్థికశాఖలోని వ్యయ విభాగం వెల్లడించింది. అయితే, దేశవ్యాప్తంగా భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని వీటిలో నిబంధనలను సడలించినట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సర నిధులకు సంబంధించిన వినియోగ ధ్రువీకరణపత్రాల కోసం వేచిచూడకుండానే ఈ మొత్తాన్ని విడుదల చేస్తున్నట్లు పేర్కొంది.

## సాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు

### – జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం జూలై 12:- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన నామ పత్రాల పరిశీలన అనంతరం వాటిని అధికారులు ఆమోదించినట్లు జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ తరఫున 10 మంది, వైకాపా తరఫున 10 మంది నామ పత్రాలు దాఖలు చేసారు. వాటిలో ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో వారందరినీ అర్హులుగా ప్రకటించారు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉందని, 19వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఇప్పటికీ మా అమ్మ నా గురించి అలా అనుకోవడం లేదు: ద్రవిడ్

ఇంటర్నెట్ డెస్క్: రెండేళ్ల కిందట ఓ యాప్ ప్రచారం కోసం టీమ్‌ఇండియా కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన యాడ్ గుర్తుంది కదా.. "నేను ఇందిరానగర్ గూండా' అంటూ ఆ యాడ్‌లో రాహుల్ అందరినీ భయపెడతాడు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ద్రవిడ్ ఇలాంటి యాడ్ చేస్తాడని ఎవరూ ఊహించలేదు. తాజాగా విండీస్ పర్యటనలో ఉన్న ద్రవిడ్ అప్పటి ప్రచార చిత్రంపై స్పందించాడు. అభిమానులు, ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన వచ్చిందని, తన తల్లి మాత్రం ఇప్పటికి తాను అలా చేయడం నమ్మలేదని ద్రవిడ్ తెలిపాడు.

"అలాంటి యాడ్ చేసిన తర్వాత నన్ను చూసే విధానం మారింది. నేను ఎప్పుడు భగ్గుమంటానో అని ఆలోచిస్తున్నారు. అయితే.. ఆ యాడ్ పట్ల స్పందన బాగా వచ్చింది. అభిమానులు సానుకూలంగానే స్వీకరించారు. కానీ, మా అమ్మకు ఇంకా నమ్మకం కుదరలేదు. నేను గ్లాస్‌ను పగలకొడతానని ఇప్పటికీ నమ్మలేదు. 'నువ్వు అలా ఆలోచిస్తున్నావా..?' అని నాతో అంది. నేను ఇప్పటి వరకు చేసిన యాడ్స్‌లో ఇబ్బంది కలిగించింది ఇదొకటి. ముంబయి వీధుల్లో అలా చేయాల్సి వచ్చింది. ఇది యాడ్ అయినప్పటికీ మన చుట్టూ ప్రజలు ఉన్నారు. వారు యాక్టర్లు లేదా ఇతరులు అయి ఉండొచ్చు. నా మాదిరిగా నడి రోడ్డులో నిల్చుని అరుస్తూ, గోల చేస్తూ ఉంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది" అని ద్రవిడ్ వివరించాడు.

విండీస్‌తో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లను ఆడేందుకు భారత్ పర్యటిస్తోంది. వెస్టిండీస్‌తో డొమినికా వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌ను కూడా ఇదే సిరీస్‌తో ప్రారంభించనుంది.

# వెనుకబడిన కులాల సాధికారతకు కృషి చేస్తా

- ఎంపీ జీవీఎల్ చొరవతో ఉత్తరాంధ్రలో మూడు కులాల ముందడుగు
- కళింగవైశ్య,శిష్టకరణ,సొండి కులాలను కేంద్ర ఓ.బి.సి జాబితాలో చేర్చే అంశం
- హర్షం వ్యక్తం చేసిన ఆయా కులసంఘాల ప్రతినిధులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): వెనుకబడిన కులాల సాధికారతకు, మరియు వెనకబడిన కులాల సమస్యల పరిష్కారానికి తాను పూర్తి ప్రయత్నం చేస్తునానని, పై కులాల సాధికారత తన సంకల్పం అనీ బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. విశాఖపట్నం లోని తన పార్లమెంటు కార్యాలయంలో బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ గతంలో తూర్పు కాపుల రిజర్వేషన్ కు సంబంధించి వారిని ఎన్సీబీసీ వద్దకు, కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వద్దకు తీసుకువెళ్ళి పరిష్కారదిశగా పని చేయడం జరిగిందని తెలియచేస్తూ కేంద్ర జాబితాలో ఉన్న వెనుకబడిన తరగతులకు కూడా విద్యా ఉద్యోగ అవకాశాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నవనీ, అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 142 వెనుకబడిన కులాలకు ఐదు కేటగిరీలుగా బీసీ రిజర్వేషన్ లభిస్తున్నవనీ తెలియచేశారు.

వెనకబడిన కులాలకు రాష్ట్ర జాబితా, కేంద్ర జాబితా అంటూ రెండు వేరువేరు జాబితాలు ఉన్నదని రాష్ట్రంలో ఉన్న జాబితాలో కేవలం 103 కులాలకు మాత్రమే కేంద్ర ఓబీసీ జాబితాలో కూడా రిజర్వేషన్ వర్తింపజేయబడుతున్నదని, మిగిలిన కులాలకు ఆ అవకాశం లేదని దానికి కారణం ఇప్పటివరకు ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సరైన ప్రయత్నం జరగకపోవడం అనీ ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు.మిగిలిన కులాలు సామాజిక న్యాయ పరంగా చాలా వెనకబడి ఉన్నాయని, తద్వారా అవి అన్నీ రకాలుగా వెనుకబడ్డాయని ఆయన బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వెనకబడిన కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చే అంశం రాష్ట్ర ప్రభుత్వం ఆ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని సిఫారసు చేయడం మొదలుకొని, ఎన్సీబీసీ మరియు క్యాబినెట్ తీర్మానం ద్వారా పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందటంతో పాటు రాజ్యాంగ సవరణ వంటి అత్యంత క్లిష్టమైన ప్రక్రియగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర జాబితాలో ఉన్న అనేక వెనుకబడిన కులాలకు కేంద్ర ఓబీసీ జాబితాలో చోటు లభించడం చాలా కష్టతరమైన ప్రక్రియ అనీ అన్నారు.దీనికి సగం కారణం ఆయా కులాలను ఓబీసీలో చేర్చమని గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం లేఖలు పంపి చేతులు దులుపుకోవడం ద్వారా తమ పని ముగిసిందని భావించడమనీ, వాటికోసం ఇంకా స్పష్టమైన రీతిలో ప్రయత్నించాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. అందువలన పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన పై మూడు కులాల ను కేంద్ర OBC జాబితాలో చేర్చే విధంగా తాను ప్రయత్నించి వారికి న్యాయం జరిగేలా చేసేందుకు శక్తి వంచన లేకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని బిజెపీ ఎంపి జీవీఎల్ పై మూడు కులాల జాతీయ మరియు రాష్ట్ర ప్రతినిధుల సమక్షంలో పత్రికా సమావేశంలో హామీ నివ్వగా అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ శ్రీ హన్సరాజ్ అహిర్‌తో మాట్లాడినట్లు ఎంపీ జీవీఎల్ తెలిపారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఈ మూడు కులాలకు ఓబీసీ రిజర్వేషన్లు సాధించే లక్ష్యంతో త్వరలో ఈ కులాల నేతలను ఢిల్లీకి తీసుకెళ్లి అన్ని సమావేశాలు ఏర్పాటు చేస్తానని ఎంపీ జీవీఎల్ తెలిపారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com